

భక్తజనసంద్రం..
## యాదాద్రి క్షేత్రం

కార్తీక మాసం నేపథ్యంలో ఆలయ తిరువీధుల్లో రద్దీ
ఇష్టదైవాలను దర్శించుకున్న 50 వేలమంది భక్తులు
ధర్మదర్శనానికి 2గంటలు, ప్రత్యేక దర్శనానికి గంట

2లో


# Crime News దిక్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సోమవారం, నవంబర్ 04, 2024 | సంపుటి - 20 | సంచిక 39 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.



అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064




# బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్

## వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ
కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం.. చైర్మన్, ముగ్గురు సభ్యులు!
చిత్తశుద్ధితో ఉన్నామన్న రేవంత్.. 6 నుంచి రాష్ట్రంలో కులగణన

రాష్ట్రంలో బీసీ జనాభా గణనకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీల లెక్కలు తీసేందుకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారంలోగా కమిషన్‌ను ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన జీవో జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ : రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను రెండు వారాల్లో నియమించాలంటూ హైకోర్టు అక్టోబరు 30న ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీల జనాభాను లెక్కించే పనిని బీసీ కమిషన్‌కు అప్పగించడం చెల్లదని, ఇందుకు రాజ్యాంగంలోని నిబంధనలు అంగీకరించవని పేర్కొంటూ మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా లెక్కలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు లేవనెత్తిన అంశాలపై సమీక్షించారు. 2లో



# 67% బియ్యం ఇవ్వాల్సిందే

రికవరీ శాతం తగ్గింపునకు సర్కారు ససేమిరా
ఈ మేరకు డీఎస్‌వో, డీఎంలకు ఆదేశాల జారీ
డీసీపీలో ఉండటంతో మార్గదర్శకాలు కచ్చితం
సన్నధాన్యం సేకరణకు కేంద్రం ప్రత్యేక అనుమతి
పీడీఎస్‌కు 36 లక్షల టన్నులు కేంద్రం కోటాలోనే
షరతుల్లేకుండా ధాన్యం ఇవ్వాలంటున్న మిల్లర్లు

హైదరాబాద్ :
సన్న ధాన్యాన్ని మర ఆడిస్తే వచ్చే బియ్యం శాతం తక్కువగా ఉంటోందని, 67% బియ్యం ఇవ్వలేమంటున్న మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. కేంద్రం, భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా 67% కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన డీ-సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్మెంట్ (డీసీపీ) రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఉండటంతో.. ఎఫ్‌సీఐ నిబంధనల్ని మార్చేదిలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల భవన్ నుంచి డీఎస్‌వో, డీఎంలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

మిగతా 2లో

## రానున్న 10 రోజులు వర్షాలే..వర్షాలు



2లో

### వాతావరణ శాఖ వెల్లడి

బంగాళాఖాతంలో మళ్లీ మరో అల్ప పీడనం ఏర్పడనుంది. మళ్లీ వర్షాలు ఫుల్లుగా కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. నైరుతి బంగాళా ఖాతంలో ఈనెల 6, 7 తేదీల్లో మరో అల్ప పీడనం ఏర్పడ బోతున్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

## రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2లో

వరంగల్ బ్యూరో : వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు

# రైతుల ఓట్లు కావాలి.. వడ్లు వద్దా?

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు



నంగునూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల ఓట్లు కావాలి.. కానీ వారి వడ్లు పట్టవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లా, మండల కేంద్రంలోని బద్దిపడగలో ప్రభుత్వం ఏర్పాటు చే సిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ హయాంలో వడ్లు కల్లాలకు రాకముందే సంచులు పంపించి, మిల్లులు టైయప్ చేపించి, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటు చేసి మరీ రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేశారన్నారు. కానీ, ఇపుడు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు దక్కడం లేదని, రేవంత్ సర్కార్ నెలరోజులైనా వడ్లు కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. కోతులు, పందికొక్కులు వడ్లను నాశనం చేస్తున్నాయని 2లో

# ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం:కెటిఆర్



హైదరాబాద్ : సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించ డంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వాళ్లు.. కాళేశ్వరం మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టినవాళ్లు..పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి 2లో

## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2లో

మిర్యాలగూడ: త్వరలోనే రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో

# నీటి పారుదల శాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

రాహుల్‌బొజ్జాను ఆదేశించిన మంత్రి ఉత్తమ్
'సీతారామ' ప్రాజెక్టుపై సమీక్షలో.. మంత్రుల ముందే.. సీఈ వర్సెస్ ఈఎన్‌సీ
నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు
అధికారులకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్

హైదరాబాద్ : నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్(సీఈ) ఎం. శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ-జనరల్) జి.అనిల్ కుమార్‌పై చర్యలు తీసుకో వాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జాను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టులో అనుమతుల్లేకుండా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణం, అనుబంధ పనుల టెండర్ల నిర్వహణలో జరిగిన తప్పిదాలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తమ్ అనుమతుల్లేకుండా పనులు చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధ నలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సందర్భంగా.. డిస్ట్రిబ్యూటరీలు, ఇతర పనులకు 2లో



## భక్తజనసంద్రం.. యాదాద్రి క్షేత్రం

భువనగిరి అర్బన్ : యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. కార్తీక మాసం రెండో రోజు, వారాంతపు సెలవుదినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోగా క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్‌రోడ్డులో కూడా వాహనాలను పార్కింగ్ చేశారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సత్యదేవుడి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లలో వచ్చిన సుమారు 50వేల మంది భక్తులు ఇష్టదైవాలను దర్శించుకున్నారు. వీఐపీ టికెట్(రూ.150) దర్శనానికి ఒక గంట, ధర్మ దర్శనానికి 2గంటల సమయం పట్టింది. కాగా, క్యూకాంప్లెక్సులతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.60,82,772 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు.


## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ



ఆదివారం నీటి పారు శా ఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, సి నిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి యూనిట్ సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూ టీ సీఎం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ నిపుణులు, మేధావు లు అన్నివర్గాల ప్రజలందరి అభిప్రాయాలు సేకరించి అసెంబ్లీలో చర్చించిన తర్వాత నూతన ఎన ర్జీ పాలసీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. గ తంలో వైటీపీఎస్ యూనిట్ 2 సింక్రనైజేషన్ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందేనన్నారు. 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చే స్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చే పడుతున్నామని అన్నారు. 202829 నాటికి రా ష్ట్రవ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్ డి మాండ్ ఉండవచ్చునని అంచనాలు రూపొందించామని, ఇది 20342035 నాటికి 31,809 మె గావాట్ల డిమాండ్‌కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. పరిశ్రమలు, ఇతర అవసరాలను అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయి లో విద్యుత్ అందించే విధంగా ప్రణాళికలతో ముందుకు పోతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, ఇ తర అవసరాలకు విద్యుత్ లేదని అనిపించకూడదని అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని స్పష్టం చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్లుగా విద్యుత్ ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా ఇంధన వనరుల ద్వా రా 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్‌ను ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైటీపీఎస్ చైర్మన్ సందీప్‌కుమార్ సుల్తానియా క లెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, టెక్నిక ల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానంద్, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య తదితరులున్నారు.

## రానున్న 10 రోజులు వర్షాలే..వర్షాలు

ఈ ప్రభావంతో తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. నవంబర్ రెండవ వారంలో బంగాళా ఖాతంలో మరో అల్ప పీడనం కూడా ఏర్పడే ఛాన్స్ ఉందని ఐఎండి ప్రకటించింది. దీని ప్రభావంతో ఏపీ లోని దక్షిణ కోస్తా, రాయలసీమల్లో, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తాజాగా ఏర్పడబోయే అల్ప పీడనం ప్రభావంతో 7వ తేదీ నుంచి 11 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. 6వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. కాగా గత నెలలో బంగాళా ఖాతంలో 3 అల్ప పీడనాలు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే మరో అల్ప పీడనం ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేయడంతో తీర ప్రాంతాల అధికారులు అప్రమత్తమయ్యారు. తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్ : తెలంగాణ లోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్ర వర్ష సూచన చేసింది. హైదరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో వర్షం పడొచ్చని వాతావరణ శాఖ చెప్పింది. మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ క్రమంలో ఏపీ వాతావరణ విభాగం కూడా కీలక ప్రకటన చేసింది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడులో హై అలర్ట్ : ఇదిలా ఉంటే తమిళనాడుకు మరో తుఫాన్ ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీ పురానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వచ్చే 48 గంటలు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మొత్తం 19 జిల్లాలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది.



# బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్

అందరి ఏకాభిప్రాయం మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం..

బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి కులగణన ప్రారంభించనున్న నేపథ్యంలో.. బీసీ రిజర్వేషన్లపై భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులకు అనుగుణంగా నడచుకోవాలని అన్నారు. కాగా, బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్వాగతించారు. రాష్ట్రంలోని బీసీ సమాజం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని, బీసీలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

కమిషన్‌కు చైర్మన్, ముగ్గురు సభ్యులు..

బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను చైర్మన్, ముగ్గురు సభ్యులు, ఒక మెంబర్ సెక్రటరీతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఏర్పాటైన రాష్ట్ర బీసీ కమిషన్‌కు కూడా చైర్మన్, ముగ్గురు సభ్యులతోపాటు ఒక మెంబర్ సెక్రటరీ ఉన్న విషయం తెలిసిందే.

## 67% బియ్యం ఇవ్వాల్సిందే

ఎఫ్‌సీఐ లెక్క ప్రకారం క్వింటాలు ధాన్యం తీసుకున్న రైస్‌మిల్లర్ నుంచి 67 కిలోల చొప్పున సన్నబియ్యం వసూలు చేయాల్సిందేనని ప్రభుత్వం సూచించింది. కానీ, ఈ నిర్ణయాన్ని రైస్‌మిల్లర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. దొడ్డు ధాన్యమైతే 67 కిలోల బియ్యం వచ్చే అవకాశం ఉంటుందని, సన్న ధాన్యంతో 58 నుంచి 60 శాతానికి మించి బియ్యం రాదని అంటున్నారు. అయితే.. కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక, సేకరణ, కేటాయింపులకు అనుగుణంగా నోడల్ ఏజెన్సీగా ఉన్న రాష్ట్రాలు, కార్పొరేషన్లు వ్యవహరించాల్సి ఉంటుంది. ధాన్యం సేకరణ సెంట్రల్ పూల్ (కేంద్ర ప్రభుత్వ కోటా)లో జరుగుతుంది. రాష్ట్రాలు కూడా తమ రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలను పరిగణనలోకి తీసుకొని ఆహార ఉత్పత్తులను సేకరిస్తాయి. మిగులుబాటు ఉంటే ఎఫ్‌సీఐకి అప్పగిస్తాయి. కొన్నేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం ఈ విధానాన్నే అనుసరిస్తోంది. అయితే ఈసారి రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయి. 2025 నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సన్న ధాన్యం సేకరించాల్సిన అవసరం ఏర్పడింది. సన్న ధాన్యం పండించేలా రైతులను ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా ఇస్తామని ప్రకటించింది. మద్దతు ధరకే కొనాల్సి ఉండడంతో.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డీసీపీ సిస్టమ్ ప్రకారం.. కనీస మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. అలా చేస్తేనే అన్నిరకాల పారామీటర్లు సరితూగుతాయి. కానీ, సర్కారు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం విక్రయించిన రైతులకు ఎమ్మెస్పీకి రూ.500 బోనస్ కలిపి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో ఎమ్మెస్పీని ఓపీఎమ్మెస(ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)లో, బోనసను రిజర్వు బ్యాంక్ ఆపరేషన్‌లో ఉన్న 'ఈ-కుబేర్' సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో రైతులకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి కూడా తీసుకుంది. రాష్ట్ర ప్రజల పీడీఎస్ అవసరాలకు సరిపోయేంత ధాన్యాన్ని సెంట్రల్ పూల్(కేంద్ర ప్రభుత్వ కోటా)లో సేకరించాలని నిర్ణయించింది. పీడీఎసకు, ఇతర సంక్షేమ పథకాలకు కలిపి ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమవుతున్నాయి. ఇంత బియ్యం ఉత్పత్తి కావాలంటే 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు 50 లక్షల టన్నుల సన్నధాన్యం వస్తుందనే అంచనాలున్నాయి. ఇందులో రాష్ట్ర అవసరాలకు సరిపడా బియ్యాన్ని ఉంచుకొని.. మిగిలిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కనీస మద్దతు ధర నిర్వహణ(ఎమ్మెస్పీ ఆపరేషన్స్)లో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయకపోవడంతో కేంద్రం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే దొడ్డు ధాన్యం స్థానంలో సన్న ధాన్యం సేకరించి, మిల్లింగ్ చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చేసుకుంది. తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పీడీఎస్ కోటాలో నెలవారీగా ఇచ్చే దొడ్డు బియ్యానికి బదులు.. సన్న బియ్యాన్ని డ్రా చేస్తుంది. పేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ చేస్తుంది. రికవరీ విషయంలో తగ్గేదేలే? కస్టమ్ మిల్లింగ్ నిబంధనలను ఎట్టిపరిస్థితుల్లోనూ సడలించకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇటీవల జారీ చేసిన జీవో నంబరు-27లో కేవలం బ్యాంకు గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ అంశాలనే ప్రస్తావించింది తప్ప.. సీఎంఆర్ రికవరీ శాతం జోలికి పోలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు, ఎఫ్‌సీఐ మార్గదర్శకాలు ఎలా ఉంటే.. అలాగే నడుచుకోవాలని మిల్లర్లకు సూచించింది. అయితే క్వింటాలుకు రూ.10 నుంచి రూ.20 ఉన్న మిల్లింగ్ చార్జీలను రూ.40 నుంచి రూ.50కి పెంచింది. ఉప ఉత్పత్తులైన నూకలు, పరం, తౌడు, ఊకపొట్టు కూడా రైస్‌మిల్లర్లకే చెందుతుంది. క్వింటాలు ధాన్యం తీసుకున్న రైస్‌మిల్లరు67 కిలోల సన్నబియ్యాన్ని సీఎంఆర్ రూపంలో ఇవ్వాలనే నిబంధన కచ్చితంగా అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 67 శాతం సీఎంఆర్ ఇవ్వలేమని, 58 నుంచి 60 శాతం రికవరీ మాత్రమే వస్తుందని రైస్‌మిల్లర్లు చేస్తున్న విజ్ఞప్తిని పట్టించుకోవడంలేదు. దీంతో మిల్లర్లు రూటు మార్చి.. సెక్యూరిటీ డిపాజిట్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. షరతులు వద్దంటున్న మిల్లర్లు.. సీఎంఆర్ డెలివరీ సక్రమంగా చేసిన వారిని, చేయని వారిని ప్రభుత్వం కేటగిరీల వారీగా విభజించింది. 10 శాతం నుంచి 25 శాతం వరకు బ్యాంకు గ్యారెంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వాలని నిబంధన విధించింది. కానీ, గత ప్రభుత్వ హయాంలో ఇచ్చినట్లుగానే ఎలాంటి షరతులు లేకుండా తమకు ధాన్యం అప్పగించాలని, బీజీ సిస్టమ్‌ను ఎత్తివేయాలని మిల్లర్లు కోరుతున్నారు. లేకపోతే ధాన్యం దించుకునేది లేదని మెలిక పెడుతున్నారు. కానీ, షరతుల్లేకుండా ధాన్యాన్ని అప్పగిస్తే రైస్‌మిల్లర్లు గతంలో మాదిరిగానే అమ్ముకుంటారని, సీఎంఆర్ సక్రమంగా ఇవ్వరనేది ప్రభుత్వ వాదన. అందుకే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేసి, అధ్యయనం చేయించి, అభిప్రాయాలు సేకరించి, క్యాబినెట్‌లో ఆమోదం తీసుకొని జీవో నెం- 27ను వెలువరించింది. బ్యాంకు గ్యారెంటీ/సెక్యూరిటీ డిపాజిట్ సిస్టమ్‌ను వెనక్కితీసుకునే ఆలోచనలో కూడా ప్రభుత్వం లేదు. ఏది ఏమైనా 67 శాతం రికవరీ రేటు చొప్పున సీఎంఆర్ వసూలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉండడం రైస్‌మిల్లర్లకు మింగుడు పడటంలేదు.

## నీటి పారుదల శాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

పరిపాలనపర అనుమతుల కోసం ప్రతిపాదనలను సమర్పించినా, ఈఎన్‌సీ(జనరల్) సహకరించడం లేదని సీఈ ఆరోపణలు చేశారు. దీనికి ఈఎన్‌సీ స్పందిస్తూ.. తమకు సవివర అంచనాలు(డిటైల్డ్ ఎస్టిమేట్స్) అందలేదని బదులిచ్చినట్లు తెలిసింది. ఈ వివరాలు లేకుండా అనుమతులు ఇస్తే.. అంచనాలు భారీగా పెరిగే ప్రమాదముందని వివరించారు. దాంతో సీఈ పెద్దగా అరుస్తూ.. ప్రభుత్వ ఆదేశాలతోనే టెండర్లను ఆహ్వానించినట్లు బదులిచ్చారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఒకరినొకరు ఏకవచనంతో పిలుచుకోవడంతో.. ఉత్తమ్ సీరియస్ అయినట్లు సమాచారం. దాంతో.. సీఈ, ఈఎన్‌సీని పిలిపించుకుని, తగిన చర్యలు తీసుకోవాలంటూ నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జాను మంత్రి ఆదేశించారు. కాగా.. సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.7,926.14 కోట్ల అంచనాతో 2016 ఫిబ్రవరి 18న పరిపాలనపర అనుమతులివ్వగా, 2018 ఆగస్టులో రూ.13,057 కోట్లకు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిని తప్పుబటుతూ రాష్ట్ర మంత్రులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివారం సామాజిక మాధ్యమం వేదికగా కేటీఆర్ ఆరోపణలు చేశారు. గత నెలలోనే ప్రతిపాదనలు.. డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేయాలని కోరుతూ కొత్తగూడెం సీఈ గత నెలలో నీటిపారుదల శాఖకు ప్రతిపాదనలు పంపించారు. డిటైల్డ్ ఎస్టిమేట్స్, డిజైన్లు, డ్రాయింగ్స్ లేకపోవడంతో వాటిని సమర్పించాలని కోరుతూ ఈఎన్‌సీ(జనరల్) ఆ ప్రతిపాదనలను వెనక్కి పంపారు. గత నెలలో నిర్వహించిన ఓ సమీక్షలో మంత్రులు ఆదేశించడంతో ప్రాజెక్టు అధికారులు తొందరపడి టెండర్లను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పరిపాలనాపరమైన అనుమతులే కాకుండా.. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా టెండర్లను ఆహ్వానించడం నిబంధనల ఉల్లంఘననే అని నీటిపారుదల శాఖలో చర్చ జరుగుతోంది. అయితే.. మంత్రుల సమీక్ష మినట్స్‌లో.. తక్షణమే టెండర్లను నిర్వహించాలని మంత్రులు ఆదేశించిట్లు స్పష్టంగా ఉందని, అందుకే టెండర్లను పిలిచినట్లు బాధ్యులైన అధికారులు చెబుతున్నట్లు సమాచారం. బిడ్లను తెరవడానికి అనుమతులు తప్పనిసరి.. డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు సంబంధించిన ఆరు టెండర్లకు ఈ నెల 8తో, ఒక టెండర్‌కు ఈ నెల 4తో బిడ్ల దాఖలు గడువు ముగియనుంది. కమిషనరేట్ ఆఫ్ టెండర్స్(సీఓటీ)లోని చీఫ్ ఇంజనీర్ల కమిటీ బిడ్లను పరిశీలించి ఎల్-1 బిడ్డర్‌ను ఖరారు చేయాల్సి ఉంటుంది. సంబంధిత పనులకు పరిపాలనపర అనుమతులు, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా బిడ్లను తెరిచి.. పరిశీలించడానికి నిబంధనలు ఒప్పుకోవని అధికారవర్గాలు గుర్తుచేస్తున్నారు. ఇదే విషయాన్ని ఈఎన్‌సీ(జనరల్) పదేపదే ప్రస్తావించడమే వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ జరుగుతోంది. విజిలెన్స్ విచారణలు కూడా అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం తెలిసిందే..!

## రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

నాయిని రా జేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్యతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులు, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులు, భద్రకాళి మా డవీధులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..భద్రకాళి చెరువు ను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించా రు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం రూ.158 కోట్లు మంజూరు చేసిందని, బొం ది వాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకా ళి క్యాచ్‌మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణ కు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్‌ను పరిశీలించారు. ఆయా వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా ఆయా పనులు నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడు తూ.. క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి ఆలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్,ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని, ఈ ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా భక్తుల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడవీధులను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆలయాన్ని అనుకుని ఉన్న చెరువును అభివృద్ధి చేయడానికి పరిశీలించామని అన్నారు. సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి, చెరువు లోతు తగ్గి, సమాంతరంగా మారడం కారణంగా నీరు నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంతవాసులకు ఎయిర్‌పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలను తయారు చేశామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు భీంరావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్, కూడా, జిడబ్ల్యుఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం:కెటిఆర్

రాష్ట్రాన్ని ఆగం పట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు. సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్‌లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఎకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరంపై కమిషన్‌లు వేసి విచారణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ ట్వీట్ చేశారు.

## రైతుల ఓట్లు కావాలి.. వడ్లు వద్దా?

రైతులంతా ఇంటికి వెళ్లకుండా కల్లాల కాడ కావలి కాస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. జగిత్యాల, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్లలో రైతులంతా రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారని మండిపడ్డారు. రూ.7,521లకు కొనుగోలు చేయాల్సిన పత్తిని కేవలం రూ.5000లకు రైతులు అమ్ముకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. పత్తికి మద్దతు ధర లేదని, మక్కల కొనుగోలు కేంద్రాలు లేవని, వడ్లు రూ.1800లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పంట పండించుకునేందుకు కష్టపడాలి, పండించిన పంటను కూడా అమ్ముకునేందుకు కష్టపడాలా అని సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదని, వంద కారణాలు చూపించి ఇప్పటివరకు చాలామందికి రుణమాఫీ చేయలేదన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా కెసిఆర్ రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్లు రారన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు చేసిన ప్రభుత్వం రెండు నెలలైనా డబ్బులు ఇవ్వలేదని, దీంతో చాలామంది రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వానకాలం వరి సాగైందని, 9 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయి కానీ ఇప్పటివరకు అధికారులు వెయ్యి మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేదన్నారు. కెసిఆర్ హయాంలో మంత్రులు, ఎంఎల్‌ఎల జీతాలు ఆపి మరీ రైతులకు రైతుబంధు డబ్బులు వేశారన్నారు. 11 సార్లు కెసిఆర్ రూ.72,815 కోట్లు రైతుబంధు డబ్బులు వేశారన్నారు. రైతులకు గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఇచ్చే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌ను వదిలి, కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, రూ.500 బోనస్ ఇవ్వాలని, లేకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగం గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, సిద్దన్నపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాగుల సారయ్య, పలు గ్రామాల మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పెరిగిన వాయు కాలుష్యం

వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గత 72 గంటల్లో సిటీలో గాలి నాణ్యత క్షీణించింది. టపాసులు భారీగా కాల్చడంతో కాలుష్యం పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 శాతం కాలుష్యం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 171 గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదు కాగా కాప్రా, బొల్లారం, పటాన్‌చెరు, సోమాజిగూడ, సనత్ నగర్ అధికంగా వాయు కాలుష్యం పెరిగింది. రాష్ట్ర రాజధానిని వాయు కాలుష్యం కమ్మేస్తోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం హైదరాబాద్‌లో 171 ఏక్యూఐ నమోదైంది. ఢిల్లీ తరహాలోనే హైదరాబాద్‌లో వాయు కాలుష్యం పెరిగిపోతుండటం నగరవాసులను కలవరపెడుతోంది. హైదరాబాద్‌లో వాయు కాలుష్యం కారణంగా గత దశాబ్దకాలంలో 6,000 మందికి పైగా మరణాలు సంభవించాయి. లాన్సెట్ ప్లానెట్ హెల్త్ సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్‌లో ఒక్క 2023 లోనే వాయు కాలుష్యానికి సంబంధించి మరణాల సంఖ్య 1,597గా ఉంది. పొల్యూషన్ వల్ల దీర్ఘకాలిక రోగులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. గుండె, శ్వాసకోశ, మూత్రపిండాలు, కాలేయం, ఇతర దీర్ఘకాలిక జబ్బులు, సమస్యలున్న వారిపై వాయు కాలుష్యం తీవ్ర ప్రభావం చూపనుంది. అప్పర్ రెస్పిరేటరీ సమస్యలు, ముక్కులు కారడం, తుమ్ములు, గొంతు పొడిబారడం, గొంతు నొప్పి వల్ల కేసులు పెరుగుతున్న పరిస్థితి. నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుండటం, వాహనాల రద్దీ పెరిగిపోవడం.. పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడం వల్లే గాలి నాణ్యత పడిపోతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హైదరాబాద్ లో కూడా గాలి కాలుష్యం ఎక్కువైంది. నగరంలో ఇటీవల గాలి నాణ్యతలో గణనీయమైన క్షీణత కనిపిస్తోంది. దీపావళి వేడుకల సమయంలో గాలి కాలుష్యం పెరిగింది. గత 72 గంటల్లో నగరంలో గాలి నాణ్యత బాగా క్షీణించిందని చెబుతున్నారు. భారీగా బాణసంచా కాల్చడమే దీనికి కారణంగా వివరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వాయు కాలుష్యం 10% పెరిగింది. కాప్రా, బొల్లారం, పటాన్‌చెరు, సోమాజిగూడ, సనత్‌నగర్ లో గాలి కాలుష్యం పెరిగింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆమోదయోగ్యమైన పరిమితి 60 ఉండగా చాలా ప్రాంతాల్లో171పై నమోదు అయింది. సోమాజిగూడలో 105 ఏక్యూఐ నమోదు కాగా, న్యూ మలక్‌పేట 335కి చేరుకుంది. యు.ఎస్ కాన్సులేట్ అబ్జర్వేటరీలో 475 గా నమోదైంది. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం : గాలి కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలను చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యం శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. శ్వాసకోశ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని, ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రెక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అధిక స్థాయి వాయు కాలుష్యానికి స్వల్పకాలిక బహిర్గతం దగ్గు, శ్వాసలోపం, ఛాతీ బిగుతు వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక ఎక్స్పోజర్ ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు కారణమవుతాయని హెచ్చరిస్తున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు

## - అనుమతి లేని డ్రోన్ డిజె సౌండ్స్ పై చర్యలు రామగుండం సిపి ఎం శ్రీనివాస్

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2024 నుండి 01-12-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత 223 హైదరాబాద్ నగర పోలీసు చట్టం1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గ తెలిపారు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2024 నుండి 01-12-2024 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని



అన్నారు. భారతియ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా కల్లెపల్లి అశోక్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ రెండో మహాసభలో పెద్దపల్లి మండల కార్యదర్శిగా కల్లేపల్లి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్, స్,వెంకటస్వామి, ఎమ్ డి. ఖాజా,ఎన్నికయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై యకయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని, ప్రజలకు సమస్యల పరిష్కారం కొరకు పార్టీగా పెద్దపల్లి లో సిపిఎం పార్టీ మండల కమిటీ ముందుండి ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజల ప్రక్షాళన నిలబడి ప్రభుత్వ హామీలు నెరవేర్చే అంతవరకు పోరాడాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి జిల్లా కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతు ముందుగా ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీకి మరియు పార్టీ నాయకత్వానికి అలాగే మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ పెద్దపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరా పోరాడుతానని, ప్రజలకు ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు గృహజ్యోతి ఉద్యోగాలు మరియు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ,బీసీ సర్కిల్, వచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తానని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ తెలియజేశారు.

## పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడ)అఖిలపక్ష సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఆదివారం బొంకూరి సురేందర్ సన్ని ఆద్వర్యంలో పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడ) ఏర్పాటు కొరకు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. 1) పెద్దపల్లి, సుల్తానా బాద్ మున్సిపాలిటీ పాలక వర్గాలతో పుడ ఏర్పాటుకు తీర్మానాలు చేయించాలి. 2) అన్ని గ్రామ పంచాయితీల తాజా మాజీ సర్పంచ్‌లతో పుడకు అనుకూలంగా లెటర్‌ల సేకరణ చెయ్యాలి. 3) జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం. 4) స్థానిక ఎంపి మరియు శాసన సభ్యులకు వినతి పత్రం సమర్పించడం 5)పెద్దపల్లి పట్టణ బంద్‌ను విజయవంతం చేయడం. 6) ముఖ్య మంత్రి గారికి వినతి పత్రం సమర్పించడం ఈ తీర్మానాలను చింతలపని సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, బుషన బోయిన రమేష్ గౌడ్, కొలిపాక శ్రీనివాస్, రామగిరి చంద్రమౌళి, జాహేద్ హుస్సేన్,పల్లె సదానందం, శివంగారి సతీశ్, అభినయ్,మంద భాస్కర్, బొద్దుపల్లి రామ్మూర్తి,పడాల సతిష్ కల్లె పల్లి రవి, కల్లెపల్లి సతీశ్, టాంక్ జై దేవ్ లడ్డు, అలువాల రాజేందర్, రామ లక్ష్మి, పర్శ సమ్మయ్య, పల్లె మదు, కీర్తి రవికుమార్, బొంకూరి భూమయ్య, కుమ్మరి కాంతయ్య తదితరులు పాల్గొని ఏకాబి ప్రాయంతో పై తీర్మానాలు చేశారు.

## నేటితో సమగ్ర కుటుంబ సర్వే ఇండ్ల పరిశీలన ప్రక్రియ పూర్తి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా నేటి ఆదివారంతో ఎన్యూమరేటర్ల ఇండ్ల గుర్తింపు ప్రక్రియ ముగిసింది. మండలంలో 78 మంది ఎన్యూమరేటర్లు 8 మంది పరిశీలకుల పరిశీలనలో ఈ కార్యక్రమం పూర్తి చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇండ్ల గుర్తింపు సేకరణలో భాగంగా ఇంటింటికి ఎన్యూమరేటర్లు స్టిక్కర్స్ అంటించారు. ఇక ఈ నెల 6 వ తేది నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఎన్యూమరేటర్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించనున్నారు. ఇండ్ల గుర్తింపు సర్వే ప్రక్రియ పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో లలిత, తహశీల్దార్ వాసంతి, ఎంపీఓ భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో మూడు బోర్ వెల్స్..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ, 3.50 లక్షల నిధులతో మూడు బోర్ వెల్స్ వేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గుండారం గ్రామంలోని రైతు వేదిక వద్ద బోర్ వెల్ తో పాటు విద్యుత్ మోటార్ ఏర్పాటు కోసం రూ, 1.50 లక్షలు , రాజాపూర్ పోచమ్మ ఆలయం వద్ద హ్యాండిల్ బోర్ వెల్ కు రూ, 1 లక్ష, గుండారం రిజార్వాయర్ షేటర్ల వద్ద హ్యాండిల్ బోర్ వెల్ కు రూ, 1 లక్ష చొప్పున గతంలోనే నిధులు మంజూరయైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సాగి శ్రీధర్ రావు, ఆకుల రాజయ్య, ఆవునూరి కిరణ్, ఆవునూరి రాజలింగు, పిడుగు పోచాలు, ముకుంద శ్రావణ్, గోస్కుల స్వామిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి..!



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్వయంభు ఆలయంగా పేరొందిన ఆదివరాహ స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం పర్వంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆదివరాహ స్వామి క్షేత్రానికి ప్రతి ఆదివారం భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇందులో కార్తీక మాసం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. ఈ కార్తీక మాసంలో ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఇక ప్రతినిత్యం భక్తుల సందడితో కిట కిటలాడనుంది. అలాగే మండలంలోని ఇతర దేవాలయాల్లో కూడా కార్తీక మాసంలో భక్తజనుల సందడి నెలకొనుంది.

## చిత్ర కళాకారున్ని సన్మానించిన శీను బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన చిత్ర కళాకారుడు కొత్తూరి మోహన్ ను కాంగ్రెస్ నేత శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు ఆదివారం ఘనంగా సన్మానించారు. రామగిరి ఖిల్లా పర్యటన సందర్భంగా బేగంపేట గ్రామంలోని చౌరస్తా వద్ద బొజ్జ శ్రీనివాస్ టైలర్ షాపు వాల్ పైన కీ.శే. దుద్దిళ్ళ శ్రీపాధరావు చిత్రపటాన్ని చిత్రీకరించినందుకు కొత్తూరి మోహన్ ఆర్టిస్ట్ ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బాధ్యతలు చేపట్టిన సింగరేణి జీ ఎం వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ.(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ గా బండి వెంకటయ్య ఆదివారం భాద్యతలు చేపట్టారు. కార్పొరేట్ ఎస్టేట్స్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయన, ఉదయం డివిజన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక ఆయనను కార్మిక నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవ వెంకటేశం డివిజన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పూలబోకెను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతించారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి నవంబర్ 03 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 19 లో నివసించే కానూరి నెహ్రు (69) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, సంగమేష్, ముజీబ్, బాలస్వామి, రవీందర్, వాలి నాగేశ్వరరావు, బాబు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, కాలనీ వాసులు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు..

## కొత్త విద్యుత్ కేబుల్ వైర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి: జనంపల్లి పురేందర్ రెడ్డి





**కూకట్‌పల్లి నవంబర్ 03 (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని కేపిహెచ్బి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా చీఫ్ ఇంజనీర్ డి.ఈ, కూకట్‌పల్లి ఏ.డి.ఈ, ఏ.ఈ చైతన్య, లైన్మెన్లు ఇతర ఉన్నత అధికారులు హాజరై వినియోగదారుల సూచనలు, అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలనీలో ఏ.ఈ చైతన్య ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలు తొలగించడం, కొత్త విద్యుత్ స్తంభాలు, వివిధ కేబుల్ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంకా తమ కాలనీలో మరికొన్ని కేబుల్ వైర్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల వెంబడి ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి, రోడ్లు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. ఉషా ముల్లపూడి రోడ్ లో రోడ్డుకి ఇరువైపులా విద్యుత్ స్తంభాలు రోడ్డుపైన ఉండటం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం?కలుగుతోందని, కాబట్టి వెంటనే అధికారులను రోడ్డు పై ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించండంతో పాటు కాలనీలో కొత్తగా కేబుల్ వైర్లు ఏర్పాటు చేయవలసిందిగా విద్యుత్ అధికారులను కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న సింగరేణి జీఎం దంపతులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, సతీమణి తో కలిసి ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కార్పొరేట్ నుండి బదిలీపై వచ్చిన ఆయన ఉదయం డివిజన్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం స్థానిక దేవాలయానికి సతీమణి తో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలతో స్వామివారిని దర్శించుకునీ, డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మంచి జరగాలని, ఏరియా అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించాలని, ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని కోరుకున్నారు. ఇక జీఎం దంపతుల వెంట డివిజన్ ఎస్ఓ టు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ బేస్ వర్క్ షాప్ జనార్ధన్, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ ఐటి నారాయణ, జేఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం రావాలి!

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. కొత్త ప్రభుత్వాల సమయంలో స్కూల్లు కొత్తగా ప్రారంభం కాబోతున్నాయి. తెలంగాణలో బుధవారం, ఎపిలో గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తోనే కార్పోరేట్ స్కూల్లకు కల్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యా పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉంది. అలాగే పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా..క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి. పాఠశాల విద్యతను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చుచేసినా..అది భవిష్యత్ పెట్టుబడి గానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటే విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంగ్లిష్ మాధ్యమం పేరుతో హడావిడి చేస్తున్నా...బోధనోపాధ్యాయుల నియామకం జరగడం లేదు. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యా యులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువుకోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషు లో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అని వేస్తున్న ప్రశ్నలకు సమాధానం రావడం లేదు. అయితే అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందిని, మౌళిక వసతులను కల్పి స్తే ఎవరూ కాదనరు. అలాగని తెలుగును నిర్లక్ష్యం చేయరాదు. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చుకోవడం లో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ముందు ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా..వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రభుత్వాలు ప్రజల పక్షాన ఆలోచించేలా తప్ప యాజమాన్యాల పక్షాన కాదని గుర్తించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు.

# గ్రంథాలయలాను ఆధునీకరించాలి



### అందుబాటులో పుస్తకాలను ఉంచాలి
### ఇంటర్నెట్ సౌకర్యం బలోపేతం చేయాలి

హైదరాబాద్ : రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తాకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విదంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు.

# వామ్మో ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత



### ఆందోళనలో తల్లిదండ్రులు

నిజామాబాద్ : జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు, వ్యవసాయపనులు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించు కుంటున్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనుల కు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## బిఆర్ఎస్ హయాంలో ఎంతో సాధించాం

### దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి :ఎమ్మెల్యే


జగిత్యాల : దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. ఇప్పుడు అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ౘకేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు.

## వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టరాదు

ఏలూరు : వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించడాన్ని లెఫ్ట్ పార్టీల నేతలు తప్పుదుపడుతున్నారు. ఇది ఉచిత విద్యుత్ పథకం ఎత్తివేసే కుట్రలో భాగమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పంపు సెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని, విద్యుత్ మీటర్లు బిగించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కొత్తగా ఏర్పడబోతున్న చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు. రైతులు దీర్ఘకాలం పోరాటాలు చేసి వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్‌ను సాధించు కోవడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం రైతుల మెడలో ఉరితాళ్ళు వేయడమే అన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేందుకే జగన్ ప్రభుత్వం జీవోను తెచ్చిందన్నారు. మోటార్లకు మీటర్లు బిగించడమంటే రైతుల మెడలకు ఉరితాళ్ళు బిగించడమేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే జీవో రద్దు చేయాలని అన్నారు.

## సంపదతో పాటే శత్రువుల రాక !

తిరుమల : మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకింరే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభపెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది.



ఆధ్యాత్మికం

# మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలి

## - కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి
## - దారులెన్నైనా ఐక్యతతో ముందుకు సాగాలి
## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లిలో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో విభేదాలు ఉన్నా పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మున్నూరు కాపులు మరింత బలోపేతం చెందాలని ఆకాంక్షించారు. కాపు కులాన్ని పటిష్ఠం చేస్తూ ఇతర కులాల ఆదరణ పొందడం ద్వారా రాజకీయంగా మరింత రానించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర కులాలతో కలిసి నడిస్తే బిసిలకు రాజ్యాధికారం సరియైన వాటా దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేపడుతున్నామని, 50 ప్రశ్నలతో 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేస్తారని, సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కులగణన తర్వాత బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు దక్కే చాన్సు ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1పరీక్షల్లో 519 పోస్టులకు 33 వేల మంది అభ్యర్థులు హాజరు కాగా 57.11 శాతం బీసీలు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఓసీలు కేవలం 8.9శాతం మాత్రమే ఎంపికయ్యారు అన్నారు. గ్రూప్ 1 పరీక్షలపై జరిగిన రాద్ధాంతం ఒత్తిదేనని తేలిందన్నారు. ఎక్కువ శాతం బీసీలు ఎంపికవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కాపుల హక్కులను పరి రక్షించుకుందాం. - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. దారులెన్నైనా ఐక్యతతో కలసి కొట్లాడి మున్నూరు కాపు హక్కులను పరిరక్షించుకుందామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని, కేసిఆర్ పాలనలో రైతులకు మేలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాపు కులస్థుల గెలుపుకు పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. కులగనన జరిగి తీరాల్సిందేనని, అపుడే కాపుల లెక్క బలం తేలి రాజ్యాధికారం వైపు అడుగులు పడుతాయాని ఆశాభావం వ్యక్తంచేశారు. పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు ఎదగకుండా కొన్ని వర్గాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాపులకు పిలుపునిచ్చారు. అగ్రవర్ణ దోపిడిదారులే రాజకీయంగా ఎదుగుతున్న కాపులను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. కాపులు అప్రమత్తంగా ఉండాలని, అగ్రవర్ణ కుట్రలకు బలికావద్దని సూచించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్ కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, కాపు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "వన్ సిటీ"ని వరద ముప్పు నుంచి రక్షిస్తాం: పట్నం మహేందర్ రెడ్డి





**కూకట్‌పల్లి నవంబర్ 03 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లిలోని "వన్ సిటీ" ని వరద ముప్పు నుంచి రక్షిస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి లోని "వన్ సిటీ"ని వరద ముప్పు నుంచి రక్షించాలని కోరుతూ" వన్ సిటీ" డైరెక్టర్స్, రెసిడెన్షియల్ ప్రతి నిధుల బృందం శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేంధర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ జడ్పి చైర్మెన్ పట్నం సునితా మహేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి సంబంధించిన ఫైల్ జీహెచ్‌ఎంసి కార్యాలయంలో పెండింగ్ లో ఉందని, చొరవ చూపి మలేషియా టౌన్ షిప్ నుంచి వచ్చే వరదను కాలువ ద్వారా డైవర్షన్ చేయాలని కోరారు. దీనికి పట్నం దంపతులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో "వన్ సిటి" డైరెక్టర్స్ సుధాకర్, వెంకీరచ్చ, మీనా, రెసిడెంట్స్ నారాయణ రెడ్డి, కళ్యాణ్, నటరాజన్, సుదర్శన్, సత్య, రఘు చరణ్, రాజు, మిని మహా పాత్రతో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వివిధ పనుల నిమ్మితం మల్కాజిగిరి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు సునితా మహేందర్ రెడ్డిని కలిసారు.

# డీజిల్ బంకు అధికారిపై చర్యలు తీసుకోవాలి

## - సింగరేణికి సీఐటీయూ డిమాండ్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసీపీ.3 ప్రాజెక్టులో నెలకొన్న డీజిల్ బోజర్ల సమస్య కారణంగా, ఉత్పత్తి, ఉత్పాదకత ల సాధన కుంటుపడుతుందని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు ఆరోపించారు. ఆదివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో కీలకపాత్ర పోషిస్తున్న రామగుండం ఓసిపి.త్రీ ప్రాజెక్టు లో భారీ యంత్రాలకు సమయాను కూలంగా డీజిల్ సరఫరా చేయక పోవడం వల్ల, శనివారం సాయంత్రం కొన్ని యంత్రాలు మూడు గంటల పాటు నిలిచి పోయాయని ఆరోపించారు. ఇక ప్రాజెక్టులో 7 డీజీల్ బోజర్లు అందుబాటులో ఉండగా అందులో పార్కింగ్ బ్రేక్ లేకుండా, గ్రీడియెంట్ కూడా ఎక్కలేని పరిస్థితిలో ఉండగా, మిగిలినవి ఉత్పత్తి ప్రమాణాల్లో కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. తద్వారా 3 డీజీల్ బోజర్లు బ్రేక్ డౌన్ కావడం వల్ల 4 గంటల పాటు ఉత్పత్తికి అంతరాయం కలిగిందన్నారు. డీజిల్ బోజర్లు లోనికి వచ్చిన తర్వాత, భారీ యంత్రాలకు డీజిల్ ఫిల్లింగ్ చేయడానికి వర్కింగ్ ప్రదేశానికి కూడా రాలేని స్థితి నెలకొందన్నారు. తద్వారా యంత్రాలే డీజిల్ బోజర్ వద్దకు వెళ్లి వచ్చేసరికి ఒక్కొక్క మిషనరీ కి దాదాపుగా ఒక గంట సమయం వృధా అవుతుందని, డీజిల్ బోజర్ నుండి నిత్యం ఒక్క షిఫ్ట్ లో కనీసం 60 లీటర్ల పైన డీజీల్ ఫిల్లింగ్ గన్ ద్వారా లీకేజ్ అవడం తో డీజిల్ నేలపాలు అవుతుందని ఆరోపించారు. కార్మికులు అత్యవసర సమయంలో ఐదు నిమిషాల పాటు అనుమతి ఆగితే ఇబ్బందికి గురి చేసే యజమాన్యం గత పది నెలలుగా సంబంధిత అధికారికి డీజిల్ బోజర్ పై పనిచేస్తున్న కార్మికులు ఫిర్యాదు చేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని దుయ్యబట్టారు. అంతేకాకుండా కార్మికులను చీడ పురుగుల్ల తీసిపారేసి నట్లుగా, బానిసల్లాగా పెత్తనం చెలాయించ డాన్ని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా మరికొన్ని నూతన డీజిల్ బోజర్లు కొనుగోలు చేసి, రక్షణతో కూడిన ఉత్పత్తి ప్రమాణాలకు ఆటంకం కలుగకుండా వ్యవహరించాలని, అలాగే ఉద్యోగులకు బడా ఖానా పెట్టి, మిషనరీ పని గంటలను పెంచాలని ఒక వైపు చెప్తూనే, మరోవైపు నిర్లక్ష్యాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని నరసింహా రావు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# మందిర్, మజీద్‌ల పేరిట రికవరీ చేయడం సరికాదు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** మందిర్, మజీద్‌ల పేరిట కార్మికుల వేతనాల నుండి చందాలు రికవరీ చేసే విధానాలను విరమించుకోవాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను హెచ్చరించారు. తమ, తమ సంఘాల పేరిట వేతనాల నుండి రికవరీ చేయించుకోవాలే తప్పా, మందిర్, మజీద్, పేరిట కార్మికుల వేతన వేతనాల నుండి రికవరీ చేసిన డబ్బులు ఎండోమెంట్ వారికి అందచేయాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని గమనించాలని ఆయన పేర్కొన్నారు. ఈ తతంగం పై ఎవరైనా ఎండోమెంట్ వారికి ఫిర్యాదు చేసినట్లయితే, కార్మికుల వేతనాల నుంచి రికవరీ చేసిన మొత్తాన్ని ఎండోమెంట్ వారికి చెల్లించాల్సి ఉంటుందని, ఇలాంటి చట్ట వతిరేకమైన విధానాలకు దిగజారకుండా సంఘాల పేరిట రికవరీ చేయాలని ఒకవైపు యాజమాన్యానికి, చేయించాలని మరోవైపు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు రియాజ్ హితువు పలికారు.

# ఇండియన్ గ్రాండ్ మాస్టర్ అర్జున్‌కు సత్కారం



**కరీంనగర్ టౌన్, నవంబర్3(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ చెస్, ఒలంపియాడ్‌లలో అద్వితీయ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ ఎరగైసి అర్జున్ ను కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి అను కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.భారత నెంబర్ వన్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 3వ చదరంగం ఆటగాడిగా అర్జున్ 2800 రేటింగ్ నమోదు చేసి తొలిసారిగా తన స్వగృహం వరంగల్‌కు వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అర్జున్ పాటు అతని తల్లిదండ్రులపూల ను ఘనంగా సన్మానించారు. చెస్‌లో భారత్ ను ప్రపంచ నెంబర్ వన్ గా నిలపడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో మెరుగైన కోచింగ్ తీసుకొని ముందుకు వెళ్తానని, చెస్ లో రాణించేందుకు ప్రతి ఒక్క క్రీడాకారులు ముందుకు రావాలని అర్జున్ తెలిపినట్లు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనుకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. చెస్ క్రీడారంగంలో అర్జున్ ఇండియా నంబర్ వన్ గా, ప్రపంచ మూడో స్థానంలో ఉండడం తెలంగాణకి గర్వకారణమని, రాబోయే రోజుల్లో తెలంగాణకు పేరు తేవాలని అను కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, అర్జున్ తల్లిదండ్రులు డాక్టర్ శ్రీనివాస్ జ్యోతి, కోచ్ సృజన్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్య దళారులకు తక్కువ ధరకు దాన్యం విక్రయించి నష్టపోవద్దు

## - నేడు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..!

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని ఆరు గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఏపిఎం శైలజ శాంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె,9:00 కమాన్ పూర్,9:30 ములకలపల్లి 10:00రాజాపూర్,10:30 గుండారం 11 గంటలు, పేరపల్లి 11:30 గ్రామాల్లో సెర్ఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఏ. పీ. ఎం శైలజా శాంతి తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. మధ్య దళారులకు తక్కువ ధరకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని కోరారు. అలాగే ధాన్యం విక్రయించిన అనంతరం నేరుగా రైతు ఖాతాల్లో బ్యాంకుల ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తయి: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.










**కూకట్‌పల్లి నవంబర్ 03 (ది క్రైమ్ న్యూస్):** కరాటే క్రీడ శారీరక దారుఢ్యానికి ప్రతీక అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి లోని పుల్లారి నారాయణదాస్ కల్యాణ మండపంలో జరిగిన 5వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫూ తాయిక్ వండ్ ఛాంపియన్ షిప్ 2024. ఈ కంపిటిషన్ కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర, బెంగళూరు, ముంబాయి, తెలంగాణ లోని నాగర్ కర్నూల్, వరంగల్, పెద్దపల్లి జిల్లాల నుండి 450 మంది విద్యార్థులు కంపిటిషన్ లో పాల్గొన్నారు. నీయుద్ధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు టి.సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేడల్స్, బహుమతులు సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో షీ.టీం లక్ష్మి రుద్రమ దేవి, సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఫౌండర్, బి.బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్, రవి, శ్రీధర్, సత్య శంకర్ తదితర మాస్టర్లు, అకాడమీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంటలో వృద్ధురాలి పై కోతుల దాడి



**మణుగూరు, అశ్వాపురం, ( ది క్రైమ్ న్యూస్):** మొండికుంట గ్రామంలో తోట కనకమ్మ అనే వృద్ధురాలిని కోతుల గుంపు వెంబడించి కరవడం వలన రెండు చేతులు విరిగినాయి.. కోతుల సమస్య మల్లెల మడుగు, మొండికుంట గ్రామాలలో తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు బయట ఎక్కడెక్కడో బందించిన కోతులను తీసుకు వచ్చి మొండికుంట సమీపంలో ని అడవి లో రోడ్డు పక్కన వదిలివేయడంతో లోపల దట్టమైన అడవి లేక ఫల వృక్షాలు లేక మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో కోతులు ప్రవేశస్తున్నాయి.. మూడు నెలలకే అవి రెట్టింపు అవుతున్నాయి. సమస్య పరిష్కారం కొరకు అయా పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు,గ్రామ పెద్దలు, యువజనులు చిత్త శుద్ధితో ప్రయత్నించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**ముత్తారం.నవంబర్.03.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మైదంబండ రహాదారిపై గత నెల 11న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గాదర్ల హరీష్ గౌడ్ (28) అనే యువకుడు చికిత్స పొందుతూ వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందాడు. మచ్చుపేట లోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామం అడవీ శ్రీరాంపూర్కు వెళ్తుండగా మైదంబండ ప్రధాన రహదారి పై బైక్ అదుపు తప్పి పడిపోయాడు. దీంతో హరీష్ కు తీవ్ర గాయాలు కాగా,స్థానికులు అతన్ని 108 సహాయంతో మొదట పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు, అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి శనివారం తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# పంట పొలాలను పాడు చేస్తున్న సిమెంట్ ఇటుకల పరిశ్రమ

- దుమ్ము ధూళి వల్ల పంట నష్టపోతున్న రైతులు
- కాలుష్యంతో సతమతమవుతున్న రైతులు, స్థానికులు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని మండలం దంతలపల్లి గ్రామాన్ని ఆనుకుని ఏర్పాటుచేసిన సిమెంట్ ఇటుకల పరిశ్రమ వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఆదివారం మంత్రపురి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లి లక్ష్మయ్య అనే రైతు అనేక విషయాలను వెల్లడించారు. 2021 లో ఏర్పాటు చేసిన సిమెంట్ ఇటుకల పరిశ్రమ వల్ల తాము పంట నష్టపోతున్నామని అన్నారు.ఇటుకల పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము దూళి వల్ల పంటలు దెబ్బతింటు న్నాయని అన్నారు. అప్పుడప్పుడు పరిశ్రమ నుంచి వచ్చే శబ్దం వల్ల దగ్గరి మనుషులతో కూడా మాట్లాడే మాటలు వినపడడం లేదని అన్నారు.పరిశ్రమ వల్ల వాతావరణ, శబ్ద కాలుష్యం ఏర్పడుతున్నదని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కాంపౌండ్ వల్ల వరద నీరు తమ పొలాలను ముంచెత్తుతున్నదని ఆవేదన వ్యక్తం చేశాడు. పరిశ్రమనుకొని 19 మంది రైతులకు చెందిన సుమారు 10 ఎకరాల ఆయకట్టు ఉన్నదని తెలిపారు. బ్రిక్స్ ఇండస్ట్రీ యజమాని తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. జనావాసాలకు దూరంగా నెలకొల్పాల్సిన పరిశ్రమను ఊరిని ఆనుకొని ఏర్పాటు చేయడంతో రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పై నుంచి వచ్చే వరద వెళ్లేందుకు రహదారికి అడ్డంగా ఏర్పాటు చేసిన పైపులను కొందరు మూసి వేయడంతో వరద నీరు వచ్చి చేరడంతో తమ పొలాలు ముంపుకు గురై తీవ్రంగా నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులకు, గ్రామ ప్రజలకు ఇబ్బంది కరంగా తయారైన సిమెంట్ ఇటుకల పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# రామగిరి ఖిల్లాను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

## - రామగిరి ఖిల్లాను సందర్శించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఎంతో ప్రాచీన సంస్కృతి గల రామగిరి ఖిల్లాను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రామగిరి ఖిల్లా అభివృద్ధి కొరకు ఐదు కోట్ల నిధులు కేటాయించగా ఆదివారం శ్రీను బాబు రామగిరి ఖిల్లా ను సందర్శించారు. ముందుగా బేగంపేటలో పెద్దమ్మ దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచి రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాబన్న, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, కమాన్పూర్ మండల శాఖ అధ్యక్షులు వైనాల రాజు, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల ప్రచార కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సుజాతల కుమార్తె డాక్టర్ నికిత రెడ్డి డాక్టర్ అవినాష్ రెడ్డిల వివాహ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ మండల అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ నర్కుటి గజానంద్, కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోత్కూరి రవీంద్ర చారి, జక్కుల రాంరెడ్డి, నాయకులు నల్లపు రాజు, మల్లారెడ్డి, లాక్యా నాయక్, దీకొండ మధు గౌడ్, అభిరామ్, జాటోత్ సంతోష్, మేఘ్య నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతించిన బిహార్ బీజేపీ నేతలు

**బిహార్ (ది క్రైమ్ న్యూస్):** జనసేన అధినేత, ఏపీడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడాన్ని బిహార్ బీజేపీ నేతలు స్వాగతించారు. బిహార్ మంత్రి నీరజ్ బాబు ఈ విధమైన వింగ్ బిహార్లో కూడా అవసరమని , సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ నేత మృత్యుంజయ్ తివారీ మాత్రం ఈ నిర్ణయంపై విమర్శలు చేశారు. ఆయన ఈ చర్యను ప్రజల క్షేత్రస్థాయి సమస్యల నుండి దృష్టి మరల్చడానికి చేసిన ప్రయత్నమని, ఈ విధంగా ప్రచారం చేసే నేతలందరూ నకిలీ సనాతనీయులని ఆరోపించారు. ఈ అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హిందూత్వ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసే దిశగా ముందుకు వెళ్తున్నారు. తాజాగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకోవడం రకరకాల చర్చలకు కారణం అవుతోంది. నరసింహ వారాహి గణం పేరుతో త్వరలోనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తానని పవన్ ప్రకటించారు. ఇవి అదికారికంగా జనసేన పార్టీకి అనుబందంగా ఉన్నట్లుగా ప్రకటించినా ప్రకటించకపోయినా ఆ పార్టీ హిందూత్వ కార్యకర్తలే అందులో ఉంటారని అనుకోవచ్చు. బీజేపీకి ఇలాంటి గ్రూప్ భజరంగ్ దళ్ ఉంటుంది. అలాగే అనేక హిందూ సంస్థలకూ బీజేపీ పరోక్షంగా మద్దతు ఇస్తుంది. వాటి ఏర్పాటులోనూ కీలంగా వ్యవహరించింది. ఇప్పుడు భజరంగ్ దళ్ తరహాలో పవన్ కళ్యాణ్ ఈ నారసింహ వారాహి గణాన్ని నియమించనున్నారని భావించవచ్చు. జనం కోసమే పుట్టిన జనసేన.. ఇప్పుడు.. సనాతన సేనగా మారుతోందా? సనాతన ధర్మ పరిరక్షణకు సిద్ధమైన పవన్ కళ్యాణ్.. పార్టీ సిద్ధాంతాన్ని కూడా మార్చే ఆలోచనలో ఉన్నారా? తిరుమల లడ్డూ వివాదం తర్వాత.. పవన్ కళ్యాణ్ భాష మారింది. వేషం మారింది. ఆయన సిద్ధాంతమే మారిపోయింది అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

- విద్యార్థులకు నష్టం జరగకుండా కుల గణన నిర్వహించాలి
- పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలి
- ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి, సదానందం గౌడ్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. పర్వత రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్లు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పీఎస్ పాఠశాలలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పిఎస్ టీచర్స్ తో పాటు హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లను సర్వేలో భాగస్వామ్యం చేసి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయాల్సిన డిఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న బిల్లులు, పిఆర్సి ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సి పీ ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ లో రాష్ట్ర జాక్టో నిర్ణయం మేరకు ఎస్టియు సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ –కుబేరిలో చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని, ఉద్యోగుల జిపిఎఫ్ బిల్లులు సైతం పెండింగ్ లో పెట్టడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ప్రభుత్వం ఇంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శి ఎం యాకూబ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుల గణన.. గ్రామాల్లో పెరిగిన హడావుడి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సమగ్ర, సామాజిక, ఆర్థిక, కులగణనకు తెలంగాణ సర్కారు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. కులాల వారీగా జనాభాను లెక్కించడం మాత్రమే కాదు.. త్వరలో చేపట్టనున్న జనగణన కార్యక్రమాన్ని బహుళ ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది.రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు అర్హుల ఎంపిక, హెల్త్ ప్రొఫైల్ డాటా సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, మహిళలకు రూ.రెండున్నర వేల ఆర్థిక భృతి తదితర కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కులగణన రోడ్ మ్యాపు రూపొందించారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రకారం కలెక్టర్లు తమతమ జిల్లాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకున్నారు.ఏడు కీలక విభాగాల అధికారుల సంయుక్త భాగస్వామ్యంతో సమగ్ర కులగణన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అందుకుగానూ సుమారు 85 వేల పైచిలుకు అధికారు లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు, ముఖ్యంగా మెగా హెల్త్ చెకప్ లో ఉపయోగపడేలా ఈ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి సమాచార సేకరణ చేయనున్నారు. సమగ్ర ప్రభుత్వాదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం కులగణనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటింటి కుటుంబ సర్వేకోసం అవసరమైన వనరులను, రికార్డులను గ్రామాలకు పంపించారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడంతో త్వరలో జరగనున్న సమగ్ర కుల గణనలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వా ములు కావాలని బీసీ సంక్షేమ శాఖ కోరారు. భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈ సర్వే, మెగా హెల్త్ చెకప్ ఉపయోగ పడుతుందన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి, జివిఆర్



**మానకొండూర్, (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పడకంటి వీరేశం ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు వీరేశం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నల్ల గోవింద రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండింటి శ్యామ్సన్, పిట్టల మధు, బోద రాజశేఖర్, పురం అనీల్, రాచర్ల రామస్వామి, అరెల్లి గోపాల్, ఇతర నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బాధ్యుల పై కఠినంగా చర్యలు తీసుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు, జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాటారం మండలంలోనీ దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పండగ పూట కూడా మంచినీళ్లకై పడరాని పాట్లు

## - నీళ్లు లేక అవస్తులు పడుతున్న కార్మిక కుటుంబాలు - ఎంపీటీసీ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పత్రిక ప్రకటన

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** గత పదిహేను రోజులుగా ఆర్జీ-త్రీ ఏరియా సెంటినరికాలనీలో సింగరేణి కార్మికులకు నీటిని సరఫరా చేయకపోవడంతో కార్మిక కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారాని పన్నూరు ఎంపీటీసీ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మికులు డ్యూటీ చేసి ఇంటికొచ్చేసరికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సింగరేణి యాజమాన్యం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తోంది. ట్యాంకర్ల ద్వారా తెచ్చే నీటికోసం ఇలా ఇళ్ల ఎదుట డ్రమ్ములు ఏర్పాటు చేసుకున్నారు. డ్రమ్ముల నీళ్లులు పై క్వార్టర్స్ తీసుకెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి అధికారులు దీనిపైన దృష్టి సారించి ప్రతిరోజు నీటి సరఫరా చేయవలసిందిగా కోరుకుంటున్నాం. అధికారుల అలసత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం తో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తోంది. సింగరేణి కార్మికులు మంచినీళ్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. బుక్కెడు మంచినీళ్ల కొరకై రోడ్డు పక్కన ట్రంబులు పెట్టి పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ అధికారులకు చెబితే తమపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు, సిబ్బందికి మొరపెట్టుకున్న ఉన్నతాధికారుల మెప్పు కొరకై ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారే తప్ప తమ సమస్యను పరిష్కరించడం లేదంటూ పండగపూట గత 15 రోజులుగా త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. చాలా కుటుంబాలు వృద్ధులు ఉన్నారని నల్లలో నీళ్లు రాకపోవడంతో దూరం నుంచి నీళ్లు మోసుకోలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సెంటనరీ కాలనీ లో ఉన్నటువంటి ఒక్కొక్క వాటర్ ట్యాంకు వద్ద సిఎస్ఆర్ నిధులతో రెండు లేదా మూడు బోర్లు వేయించి వీటికి 5%హ్రజూ% మోటర్లు ఏర్పాటుచేసి వీటి ద్వారా ట్యాంకు ఎక్కించి నీటిని సరఫరా చేయగలరు కార్మికులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాం. సింగరేణి అధికారులు దీనిపైన దృష్టి సారించి వెంటనే స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు.



## కీ.శే. దుద్దిళ్ళ శ్రీపాధరావు చిత్రపటాన్ని చిత్రీకరించినందుకు ఆర్టిస్ట్ కొత్తూరి మోహన్ సన్మానం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి ఖిల్లా పర్యటన సందర్భంగా బేగంపేట గ్రామంలోని చౌరస్తా వద్ద బొజ్జ శ్రీనివాస్ టైలర్ షాపు వాల్ పైన కీ.శే. దుద్దిళ్ళ శ్రీపాధరావు చిత్రపటాన్ని చిత్రీకరించినందుకు కొత్తూరి మోహన్ ఆర్టిస్ట్ ని ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రోడ్డ బాపన్న, తోట చంద్రన్న, ఆరెల్లి కొమురయ్య గౌడ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్ తులసిరాం గౌడ్, కేక్కర్ శ్రీనివాస్ బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్వల శంకర్. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరి కుమార్ సీనియర్ నాయకులు సందేల కుమార్ ,మాధసి శ్రీనివాస్ ,శ్రీరాముల కుమార్, బొజ్జ శ్రీనివాస్, లక్కర్తి మల్లయ్య, ముత్య చంద్రమౌళి, తీగల రాయమల్లు, రంగం దశరథం, చొప్పరి సంజువ్ బొంతల సదానందం, పాల పండ్ల రమేష్ ఉదరి రమేష్ ఉదరి రవీందర్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షునిగా పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం.నవంబర్.03.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన పోతిపెద్ది కిషన్ రెడ్డి పెద్దపల్లి జిల్లా రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షునిగా నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం సమ్మేళనం సందర్భంగా పోతిపెద్ది కిషన్ రెడ్డిని జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన పోతిపెద్ది కిషన్ రెడ్డికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. రెడ్డి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా పోతిపెద్ది కిషన్ రెడ్డి ఎన్నికవడం పట్ల మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అభినందనలు తెలిపారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి





**తొర్రూరు, ( ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3 నా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో గల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డి ని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ,ఝాన్సీ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డిని పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ని, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# విజయసాయి సగం రాష్ట్రాన్ని దోచేశారు.. సోమిరెడ్డి విసుర్లు



**నెల్లూరు జిల్లా: (ది క్రైమ్ న్యూస్):** వైసీపీ ఎంపీ విజయసాయి టీడీపీ, సీఎం చంద్రబాబుపై ట్విట్టర్(ఎక్స్)లో చేసిన పోస్ట్‌పై సర్వేపల్లి ఎమ్మెల్యే, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాను కేంద్ర మంత్రి అయితే, కార్మికులను, కూలీలను లాభాల్లో భాగస్వామ్యులను చేస్తానంటూ చెప్పారు. ఎంపీ అయితేనే విజయసాయి, అతని వియ్యంకుడు సగం రాష్ట్రాన్ని దోచేశారని ఆరోపించారు. ఇక కేంద్ర మంత్రి అయితే ఈ రాష్ట్రంలో ఏం మిగిలేది కాదని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. అయినా ఇంకా కూడా వైసీపీ బతికి బట్ట కడుతుందని ఆశ ఉందా అని ప్రశ్నించారు. మొన్న జగన్ రెడ్డి కన్నతల్లే ఆయన బతుకు బయటపెట్టిన తర్వాత ఇంకా వైసీపీ ఎక్కడుందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్మెన్లు మృతి





**మణుగూరు,(ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ షాక్ తగిలి ఓ స్కూల్లో పనిచేస్తున్న వాచ్మెన్లు మృతి చెందిన ఘటన మణుగూరు మండల పరిధిలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జి టి ఎస్ ఎస్ఎస్ సంస్థకు చెందిన గ్రీస్ మిషన్ హై స్కూల్లో ఉపేందర్, రత్నం అనే ఇద్దరు వ్యక్తులు వాచ్మెన్లుగా పని చేస్తున్నారు. ఆదివారం స్కూల్లో డ్యూటీ చేస్తుండగా స్కూల్ గోడల పై ఉన్న జెండాలను క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. జెండాలు ఇనుప పైపు కావడంతో సర్వీస్ వైర్ తగిలి ఇద్దరు వాచ్మెన్లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తులు స్థానిక మున్సిపాలిటీలోని శివలింగాపురం, కాళీమాత ఏరియాకు చెందిన ఉపేందర్, రత్నంగా గుర్తించారు. విషయం తెలుసుకున్న సబ్ డివిజన్ డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్ వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదనికి గల కారణాలు తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కాంతారావు సైతం బయట కుటుంబాలను పరామర్శించి తగిన నష్టపరిహారం అందించాలని స్కూల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## మాట్రిమోని పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను మోసంచేస్తున్న ఘరానా మోసగాళ్ళు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** తేది 05-10-2024 రోజున మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఇట్టి మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని 17,00,000 లక్షల రూపాయలు మోసపోయి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి రాగా డిజిపి షికా గోయల్ ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ %ఞూ% యం.వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పై నిందితులనిద్దరిని హరిపురం గ్రామం ముత్తారం మండలంలో పెద్దపల్లి జిల్లా నందు పట్టుకొని విచారించగా ఏ 1. ఎర్ర వెంకటనాగరాజు 29 సంవత్సరాలు 2.రామంచ సౌజన్య ఎర్ర వెంకటనాగరాజు అని తెలిపి వీరిద్దరూ కలిసి తెలుగు మ్యాట్రిమోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్లో వారి సెల్ ఫోన్ నెంబర్తో అమ్మాయిల పేరుతో ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేసి వేరే అందమైన అమ్మాయిల ఫోటోలు అప్లోడ్ చేస్తూ అబ్బాయిలకు రిక్వెస్ట్ పెట్టుచూ ఎవరైతే వాటికీ స్పందిస్తారో వారి దగ్గర నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేయాలని వారియొక్క అమ్మకు ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్ లో ఉందని హాస్పిటల్ కి ఖర్చులకు డబ్బులు కావాలని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు కావున ఇట్టి నిందితులిద్దరిని అరెస్ట్ చేసి తేది:02-11-2024 రోజున జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. అందువల్ల ప్రజలు మ్యాట్రిమోనీ డాట్ కామ్ అనే వెబ్సైట్లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి రిక్వెస్ట్ రాగానే వాటికీ స్పందించి సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి. అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్, యం.వెంకటరమణ రామగుండం ప్రకటనలో తెలిపారు.

## సిఏపీఎఫ్‌లో ఉద్యోగం సాధించిన వందనకు పీజీ కాలేజ్ వాకర్స్ తరపున ఆత్మీయ సత్కారం



**గోదావరిఖని క్రైమ్ ( ది క్రైమ్ న్యూస్):** పట్టుదలకు నిదర్శనం ఈ యువతి వందన ఎంతో కష్టపడి ప్రతిరోజు రన్నింగ్ గ్రౌండ్లో ప్రాక్టీస్ చేస్తూ రెండుసార్లు ప్రిపేర్ అయ్యి విఫలమైన పట్టుదలతో సాధించాలని దృఢ సంకల్పంతో వందన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ లో ఉద్యోగం సాధించినందున సందర్భంగా పిజి కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందనను ఘనంగా సత్కరించడం జరిగింది పిజి కాలేజ్ వాకర్స్ మాట్లాడుతూ వందన యువతకు ఆదర్శంగా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ పట్టుపడితే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని తెలిపారు ఈ కార్యక్రమంలో పిజి కాలేజ్ వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ సేవా రత్న అందుకున్న జిల్లా ప్రెస్ అధ్యక్షులు

## - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందరెడ్డిచే అవార్డుల ప్రధానం - జగిత్యాల జిల్లాకు ఆరు గురికి ప్రధానం

**జగిత్యాల, ప్రతినిధి ( ది క్రైమ్ న్యూస్ ):** అంజలీ మీడియా గ్రూపు ,అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ నంది పురస్కారాల పేరిట అవార్డులను పలు రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రధానం చేశారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కి జాతీయ సేవా రత్న, బుగ్గారం కు చెందిన డాక్టర్ నక్క రాజుకు కాకతీయ మహానంది, జాతీయ సేవా రత్న, ట్రాక్ సింగర్ గా మాన్యం రవికుమార్ కు కాకతీయ నంది, గాండ్ల మధురిమకు జాతీయ సేవా రత్న, పడాల మమతకు కాకతీయ నంది, చింత సుధీర్ కు కాకతీయ నంది,, కోరుట్ల గణేష్ కు జాతీయ సేవా రత్న లు అవార్డులు అందుకున్నారు. హన్మంకొండలోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో,అంజలీ మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ0గా రఘువీర్ గౌడ్,కూచన నాగ జ్యోతి,బాబా మియా, నక్క జితేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ పదవికే వన్నె తెచ్చారు

**- జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.. - కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు గుర్తింపు. - నా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా. - పది సంవత్సరాల విధ్వంసానికి పది నెలల్లో మార్గం చూపిస్తున్నాం.. - అంబేద్కర్ భవన నిర్మాణానికి నా వంతు కృషిచేస్తా: ప్రణవ్ బాబు**



**హుజురాబాద్ నవంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో,తెలంగాణ రావడానికి కృషి చేసిన వ్యక్తి కోదండరాం అని,అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఆ పదవికే ఆయన గౌరవాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.పదవీ పొందిన అనంతరం తొలిసారిగా హుజురాబాద్ ప్రాంతానికి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు.హుజురాబాద్ పట్టణంలో గల సిటీ సెంట్రల్ హాల్ జరిగిన పౌర సమాజంతో మాట ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లపాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని,తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు.విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్, సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైసరీ బోర్డులో నియమించామని, ఆకునూరి మురళీ,పి.ఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు.అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు.భవిష్యత్ లో ఇలాంటి సమావేశాలు జరుగుపు కోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన అంబేద్కర్ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలకు సంబంధించి జమ్మికుంట, హుజురాబాద్ హాస్పిటల్స్ కు చెరొక పదిహేను లక్షలు ఇప్పటికే కేటాయించామని తెలిపారు.వైద్యుల కొరత ఉన్నది నిజమేనని దానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా,పౌర సమాజ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఇచ్చినందుకు నిర్వాహకులను అభినందించారు. పాత్రికేయుల నివేషణ స్థలల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా ... గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పాత్రికేయుల నివేశన స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని, గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్నట్టు ఆలస్యం అయిన త్వరలో జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమస్య తెలిసిన కావాలనే జర్నలిస్టులను, ఎస్సారెస్పీ వారిని మోసం చేశారని, ప్రజా ప్రభుత్వంలో ఏలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం సురక్షితం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగపురి రాజమౌళి గౌడ్ తెలిపారు. ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన క్రియాశీల సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు పాలకుర్తి నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ నాగపురి రాజమౌళి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనునిత్యం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు అని, వికసిత భారత్ లక్ష్యం గా మోడీ సుపరిపాలన కొనసాగుతోంది అని, మోడీ నాయకత్వంపై విశ్వాసంతో ప్రజలంతా మద్దతు పలికి మూడోసారి ప్రధానిగా గెలిపించారని తెలిపారు. తెలంగాణ లో కూడా బీజేపీ పట్ల సానుకూల వాతావరణం నెలకొంది ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యే లను గెలిపించి ఆశీర్వాదించారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది అని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు, గ్యారంటీలు ఇచ్చి మోసపూరితంగా అధికారంలోకి వచ్చింది అని, ఇటీవలి పలు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు తిరస్కరించారని, సాక్షాత్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఉచిత హామీలను,గ్యారెంటీ లను ప్రజలు నమ్మడం లేదని అలాంటి హామీలను ఇవ్వొద్దు అని ప్రకటించారు అని దీన్ని బట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు నమ్మడం లేదని రుజువు చేసింది అని తెలిపారు. బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావొస్తున్నదని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, కాగు నవీన్, రాయపురం రాజకుమార్, గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, కొండ యాకన్న, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, భాస్కర్ నాయక్, నిమ్మల సంపత్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రచారాన్ని ఖండిస్తున్నాం

**- డబల్ బెడ్రూంలు ఇళ్ల స్థలాలు వస్తున్నాయని బహుళ ప్రచారం సరికాదు**

**- వర్కింగ్ జర్నలిస్టులను మభ్యపెట్టి, మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు**

**- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్**

**తొర్రూరు, నవంబర్ 3(ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ కొన్ని యూనియన్ ప్రచారాన్ని ఖండిస్తున్నామని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి.జే.ఏ ఎన్.యు.జే.ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులుగా గత కొన్నేళ్లుగా పని చేస్తున్న, జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు ఇళ్ల స్థలాలని, బహుళ ప్రచారం కొన్ని యూనియన్లు చేయడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి గత 10 పది సంవత్సరాలు గడిచిన, వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేకూర్చలేని కొన్ని సంఘాలు, వ్యక్తిగత లబ్ధి కోసం, వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామంటూ మోసగించే ప్రయత్నంలో ఒక భాగంగా ప్రచారాలు కొనసాగిస్తే ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ ప్రత్యేక కమిటీ, ఐఏఎస్ అధికారులతో, ఏర్పాటుచేసి, స్థానిక ఎమ్మెల్యేలసమక్షంలో సమగ్ర జర్నలిస్టు సర్వేన నిర్వహించి, వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి, ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు , అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డు మంజూరు చేసి వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేకూర్చాలని ఆయన తెలిపారు. కొన్ని జర్నలిస్టు యూనియన్లు కలాలను కులాలకు అనువాదిస్తూ, కుల జర్నలిస్టులకే న్యాయం చేకూర్చే విధంగా పనిచేయడం సరికాదన్నారు. అదేవిధంగా చిన్న పెద్ద పత్రికల పేరుతో, నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తూ, గత కొంతకాలంగా, పని చేస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల పేరుతో, ప్రతి ఏటా ఒక కొత్త పదాన్ని ఎంచుకొని సభ్యత నమోదు కార్యక్రమాలు అయిపోగానే," కథ కంచికి మనం ఇంటికి అన్న చందంగా"పని చేస్తూ, ఎంకిపెల్లి సుబ్బి చావుకు వచ్చిన చందంగా మారుస్తున్నారని, ఇలాంటి సంఘాల పట్ల వర్కింగ్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కొద్దిరోజులుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూములు అంటూ ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండానే స్థానికంగా యూనియన్ పరంగా డబుల్ బెడ్ రూములు ఇళ్ల స్థలాలు వస్తున్నాయని చెప్పడం హాస్యాస్పదంగా మారిందని, ఇలాంటి ప్రచారంలో కొంతమంది జర్నలిస్టులు, అప్లికేషన్ల పేరుతో ఎగబడడం, దౌర్భాగ్యంగా ఉందని, ఆయన అన్నారు. అమాయక జర్నలిస్టులను ఆసరా చేసుకుని, "అవ్వకు బువ్వ పెట్టలేనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా" కొన్ని సంఘాలు వ్యవహరించడం, ఏంటని ఆయన ప్రశ్నించారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నిజమైన, కులమత వర్గ విభేదాలు లేకుండా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ లో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హక్కులు అనేది అడుక్కుంటే రావని పోరాటం చేసి సాధించాలని ఆయన తెలిపారు.



# సరదా చావుకొచ్చింది..!

**ఫన్‌రైడ్ కోసం పోయి ప్రాణాలు పోగొట్టుకుంది**



**చిత్తూరు, (ది క్రైమ్ న్యూస్):** చిత్తూరు జిల్లా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరులో విషాద సంఘటన చోటు చేసుకుంది. తిరుచానూరులోని శిల్పారామంలో క్రాస్‌వీల్ ఓ మహిళను మింగేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో శిల్పారామం సందర్శనలో క్రాస్ వీల్‌లో ఇద్దరు మహిళలు కూర్చొని తిరుగుతున్న సమయంలో ఒక్కసారిగా అది విరిగిపోయింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన మహిళను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలిని తిరుపతిలోని సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన లోకేశ్వరిగా గుర్తించారు. శిల్పారామం క్యాంటీన్ వద్దగల వన్ సైడ్ జాయింట్ క్రాస్ రైడ్ లో ఈ ప్రమాదం జరిగింది. క్రాస్ వీల్ తిరుగుతున్న సమయంలో దాదాపు 20 అడుగుల ఎత్తు నుండి పడిపోయారు ఇద్దరు మహిళలు. ప్రమాదంలో ఒక మహిళ అక్కడి కక్కడే మృతిచెందగా మరో మహిళ తీవ్రంగా గాయపడింది. ఆదివారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించారు స్థానికులు. మృతురాలు తిరుపతిలోని సుబ్బారెడ్డి నగర్ లో ఉంటున్న చిత్తూరు జిల్లా అరగొండకు చెందిన లోకేశ్వరిగా గుర్తించారు. ఘటన అనంతరం శిల్పారామంలో క్రాస్ వీల్ ను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ ప్రభాకర్ ను తిరుచానూరు పోలీసులకు అప్పగించారు శిల్పారామం అధికారులు.

# విజయవాడ-హైదరాబాద్ రూట్‌లో రిటన్ రష్



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఫ్యామిలీతో సొంతూళ్లకు వెళ్లి దీపావళి పండుగతోపాటు వీకెండ్ ఎంజాయ్ చేసిన వారంతా ఇప్పుడు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఆదివారం ఒక్కరోజే వందలాది వాహనాలు హైవేలపైకి రావడంతో టోల్‌ప్లాజాల దగ్గర భారీ క్యూలైన్లు కనిపిస్తున్నాయి. వాహనాలన్నీ డెడ్ స్లోగా ముందుకు కదులుతున్నాయి. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాల రద్దీతో హైదరాబాద్ చుట్టుపక్కల టోల్‌ప్లాజాలు కిటకిటలాడుతున్నాయి. మరీ ముఖ్యంగా విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అవ్వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇటు చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వాహనాలన్నీ ఒక్కసారిగా రావడం టోల్‌ప్లాజాలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. రద్దీ దృష్ట్యా కౌంటర్లు పెంచినా స్కానర్లు స్లోగా పనిచేస్తుండటంతో వెహికిల్స్ కూడా అంతే స్లోగా ముందుకు కదులుతున్నాయి. అటు.. వరంగల్- హైదరాబాద్ హైవేపైనా ఇదే పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇక.. ట్రాఫిక్ జామ్‌తో అప్రమత్తమైన అధికారులు.. వాహనాల రద్దీ తొలగించేందుకు ఎక్కడికక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# ఎయిర్‌పోర్టులో శాటిలైట్ ఫోన్‌తో పట్టుబడిన అమెరికా వ్యక్తి..



**చెన్నై, (ది క్రైమ్ న్యూస్):** చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో అమెరికా వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు ఎయిర్‌పోర్ట్ అధికారులు. శాటిలైట్ ఫోన్ కలిగి ఉన్న సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అమెరికాకు చెందిన డేవిడ్ అనే వ్యక్తి సింగపూర్ వెళుతుండగా అతడి వద్ద శాటిలైట్ ఫోన్ ఉన్నట్టు సీఐఎస్ఎఫ్ బలగాలు గుర్తించారు. దీంతో అతన్ని అధికారులు అదుపులోకి తీసుకుని శాటిలైట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, విచారణ కోసం ఆ వ్యక్తిని ఎయిర్ పోర్టు పోలీసులకు అప్పగించారు. విమానాశ్రయాలలో వాటిపై నిషేధం ఉందని అధికారులు తెలిపారు. భారత్‌లో శాటిలైట్ ఫోన్లు వ్యక్తిగతంగా వినియోగించడం నిషిద్ధమని, దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో వాటిపై నిషేధం ఉందని చెన్నై ఎయిర్ పోర్టు అధికారులు వెల్లడించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల అనంతరం కేంద్ర హెూంశాఖ, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీఏసీఎస్) దేశంలో శాటిలైట్ ఫోన్లను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంపై నిషేధం విధించాయి. కేంద్ర ప్రభుత్వం, టెలికాం శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు ఉంటేనే భారత్ లో శాటిలైట్ ఫోన్లు ఉపయోగించడం సాధ్యపడుతుంది.

# వ్యాపారం

## మీ హోమ్‌లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి ఐదు మార్గాలు



రెపో రేటును స్థిరంగా ఉంచడం ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్ రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. చాలా మంది గృహ రుణ గ్రహీతలు లలో కొంత ఉపశమనం పొందుతారని ఆశించారు. ఆర్బీఐ మీ తగ్గించకపోయినా, మీరు ఈ 5 చిట్కాల సహాయంతో మీ వాయిదాలను తగ్గించుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా 7వ సారి రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. బ్యాంకులు ఆర్‌బిఐ రెపో రేటు ఆధారంగా గృహ రుణాలు, కారు రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. హోమ్ లోన్ తగ్గించడానికి చిట్కాలు: మీకు మంచి సిబిల్ స్కోర్ ఉంటే, మీరు మీ బ్యాంక్ నుండి గృహ రుణంపై తక్కువ వడ్డీ రేటును పొందవచ్చు. మీ సిబిల్ స్కోర్ కాలక్రమేణా మెరుగుపడుతున్నప్పటికీ, హోమ్ లోన్‌పై వడ్డీని తగ్గించడానికి మీరు మీ బ్యాంక్‌తో చర్చలు జరపవచ్చు. మీ రుణంపై వడ్డీని తగ్గించడానికి తరచుగా బ్యాంక్ మేనేజర్‌కు తగినంత మార్జిన్ ఉంటుంది. గృహ రుణ ఈఎంఐలను తగ్గించడానికి ఒక మార్గం ఫ్లోటింగ్ వడ్డీ రేటుకు మారడం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెపో రేటును తగ్గించిన తర్వాత మీ కూడా తదనుగుణంగా తగ్గుతుంది. మీరు మీ నెలవారీ తగ్గించుకోవాలనుకుంటే, మీరు మీ లోన్ కాలపరిమితిని పొడిగించవచ్చు. ఇది మీ నెలవారీ హోమ్ లోన్ తగ్గిస్తుంది. హోమ్ లోన్ ఈఎంఐని తగ్గించడానికి మరొక మార్గం మీ లోన్‌ని మరొక బ్యాంకుకు పోర్ట్ చేయడం. ఇది మీ నెలవారీ ఈఎంఐని తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. రుణాన్ని పోర్ట్ చేయడంపై, కొత్త బ్యాంక్ తరచుగా తన కస్టమర్లకు తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది. మీ హోమ్ లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి మీరు ప్రతి సంవత్సరం ఒకటి నుండి రెండు అదనపు ఈఎంఐలను చెల్లించవచ్చు. దీని వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి మీ లోన్ కాలపరిమితి తగ్గుతుంది. రెండవది మీ ఈఎంఐ కూడా తగ్గుతుంది.

## రికార్డ్ బద్దలు కొడుతున్న బంగారం, వెండి ధరలు



చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి.ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. మరోవైపు, బంగారం గురించి మాట్లాడితే, ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు రూ.70 వేలకు చేరుకున్న తర్వాత కూడా, 4 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చైనాలో మెరుగైన తయారీ గణాంకాల కారణంగా, వెండికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో, ఇతర మూల లోహాలకు డిమాండ్ పెరగడంతో, ధరలు పెరిగాయి. వెండి ధరలు ఏ స్థాయికి చేరుకున్నాయో తెలుసుకుందాం. రికార్డు స్థాయిలో వెండి ధరలు: దేశంలోని ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ధరలో భారీ పెరుగుదల కనిపించింది. ధరలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఎంసీఎక్స్ డేటా ప్రకారం.. రానున్న రోజుల్లో వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఎంత పెరిగింది గత వారం ఒక నెల గురించి మాట్లాడుకుంటే దాదాపు 8 శాతం వృద్ధి కనిపించింది. అంటే ఏప్రిల్ నెలలో వెండి ధర రూ.5,982 పెరిగింది. మరోవైపు, గత నెలలో వెండి ధర 9 శాతానికి పైగా పెరిగింది. అంటే ఒక నెలలో వెండి ధరలో రూ.6,892 పెరుగుదల కనిపించింది. గతేడాది చివరి ట్రేడింగ్ రోజున వెండి ధర రూ.75,500గా ఉంది. ఇందులో ఇప్పటి వరకు రూ.దాదాపు రూ.6000 వరకు పెరుగుదల కనిపించింది. అంటే ప్రస్తుత సంవత్సరంలో వెండి పెట్టుబడిదారులకు 7.32 శాతం ఆర్జించింది. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఇక బంగారం విషయానికొస్తే.. ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.70 వేలు దాటింది. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి 10 గ్రాముల బంగారంపై 1300 వరకు ఎగబాకిందంటే ధర ఏ మేరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. బంగారం ధర రూ.71,290కి చేరుకుంది. ఇక నిన్న మార్కెట్ ముగిసిన తర్వాత పది గ్రాముల బంగారం ధర రూ.70,636గా నమోదైంది. ఒక రోజు క్రితం బంగారం ధర పడిపోయి రూ.69,297 వద్ద ప్రారంభమైంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా బంగారం ధర పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో బంగారం ధర కూడా రూ.72 వేల స్థాయిని దాటే అవకాశం ఉంది. బంగారం ఎంత సంపాదించింది? ప్రస్తుత సంవత్సరంలో బంగారం వెండి కంటే ఎక్కువ సంపాదించింది. ఈ సమయంలో బంగారం ధరలో రూ.6673 పెరుగుదల కనిపించింది. అంటే ఇన్వెస్టర్లు బంగారంలో 10 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత నెల రోజులుగా మనం మాట్లాడుకుంటే, ఈ కాలంలో బంగారం ధర రూ.5,059 పెరిగింది. అంటే బంగారం పెట్టుబడిదారులకు 7.70 శాతం లాభాన్ని అందించింది. మరోవైపు, గత వారం లేదా ఏప్రిల్ నెలలో, బంగారం వెండి కంటే తక్కువ సంపాదించింది. ఏప్రిల్ నెలలో బంగారం ధర రూ.2,998 పెరిగింది. అంటే ఈ కాలంలో బంగారం పెట్టుబడిదారులకు 4.43 శాతం ఆదాయాన్ని ఇచ్చింది. చైనా తయారీ రంగం మెరుగుపడిందని హెచ్‌డిఎఫ్‌సి కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా అన్నారు. దీంతో మూల లోహాల ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. స్పాట్ సిల్వర్‌లో కనిపించిన పెరుగుదల సిల్వర్ ఫ్యూచర్లలో అంతగా లేదు. మరోవైపు, రాగి, ఇతర మూల లోహాలలో కూడా పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో వెండికి ఎంత డిమాండ్ పెరిగితే, ధరలు అంతగా పెరిగే అవకాశం ఉంది. చైనా తయారీ రంగం వృద్ధి కారణంగా వెండికి పారిశ్రామిక డిమాండ్‌లో పెరుగుదల కనిపిస్తోంది.

## హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఎప్పుడెప్పుడు రిజెక్ట్ చేస్తారో తెలుసా?

ఈ రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమే. కరోనా తర్వాత చాలా మంది ఆరోగ్య బీమాను తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే చికిత్సకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. ఆరోగ్య బీమా అవసరం. ఇది ఆసుపత్రి ఖర్చుల వల్ల మీరు ఆర్థికంగా చితికిపోకుండా చేస్తుంది. కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి సాధారణ వైరల్ లేదా డెంగ్యూ సోకితే, ఆసుపత్రి బిల్లు 2-3 లక్షలు అవుతుంది. గుండె ఆపరేషన్, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే ఖర్చు రూ.10 నుంచి 15 లక్షలకు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య బీమా లేకపోతే, అప్పుల్లో కూరుకుపోవడం ఖాయం. ఒక్కోసారి ఆరోగ్య బీమా ఉన్నా.. మీరు దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఎందుకంటే బీమా కంపెనీ క్లెయిమ్‌ను చెల్లించడానికి నిరాకరిస్తుంది. ఒక పాలసీదారుగా, మీరు దీనికి కారణాలను తెలుసుకోండి. కొన్ని కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరించవచ్చు.

# పన్ను చెల్లింపు విధానంలో కీలక మార్పులు..


## పాత, కొత్త పన్ను విధానాల మధ్య ప్రధాన తేడాలివే..!




కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25, ఏప్రిల్ 1న ప్రారంభమైనందున పన్ను చెల్లింపుదారులు పాత, కొత్త ఆదాయపు పన్ను విధానాల్లో మధ్య తేడాల గురించి తెలియక పన్ను చెల్లింపుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు విధానాలపై వర్తించే ఆదాయపు పన్ను రేట్లు, స్లాబ్ గురించి తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొత్త ఆదాయపు పన్ను విధానం ఎఫ్‌వై 2023-24 నుండి డిఫాల్ట్ ఎంపికగా మారింది. పన్ను చెల్లింపుదారుల నుంచి వారి ప్రాధాన్య పన్ను విధానం గురించి చురుకైన నిర్ణయం అవసరం. ఈ నేపథ్యంలో కొత్త, పన్ను చెల్లింపు విధానానాల్లో ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ప్రామాణిక తగ్గింపులు గతంలో పాత పన్ను విధానంలో మాత్రమే అందుబాటులో ఉన్న రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్ ఇప్పుడు కొత్త పన్ను విధానంలో కూడా విస్తరించారు. ఇది పన్ను చెల్లింపుదారులు తమ జీతం ఆదాయం నుండి రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షను క్లెయిమ్ చేసుకోవచ్చు. పన్ను రాయితీ పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 7 లక్షల వరకు ఆదాయంపై మొత్తం పన్ను రాయితీ ప్రవేశపెట్టారు. ఇది పాత పాలనలో మునుపటి రూ. 5 లక్షల థ్రెషోల్డ్ కంటే గణనీయంగా పెరిగింది. రూ. 7 లక్షల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులు కొత్త పాలనలో ఎలాంటి పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు ఉంటుంది. పాత పన్ను విధానంలో మినహాయింపులు పాత పన్ను విధానంలో మినహాయింపులు అనుమతించబడతాయి పాత పన్ను విధానంలో, పన్ను చెల్లింపుదారులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి అనేక రకాల తగ్గింపులు, మినహాయింపులు, భత్యాలను ఉపయోగించుకోవచ్చు. సాధారణ పన్ను పొదుపు మార్గాలలో పీపీఎఫ్, యూఎల్‌ఐపీలు, ఈఎల్ఎస్ఎస్, జీవిత బీమా ప్రీమియంలు, ఈపీఎఫ్ విరాళాలు, గృహ రుణ వడ్డీ, స్టాండర్డ్ డిడక్షన్, ట్యూషన్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, మరిన్నింటిలో పెట్టుబడులు ఉంటాయి. కొత్త పన్ను విధానంలో మినహా యింపులు కొత్త పన్ను విధానం ఎన్‌పీఎస్‌కు విరాళాలు, అద్దె నివాసాల కోసం ప్రామాణిక తగ్గింపులు, రవాణా భత్యాలు వంటి సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. కొత్త పన్ను విధానం జీవిత బీమా ద్వారా వచ్చే ఆదాయం, విద్య కోసం స్కాలర్‌షిప్లు, పదవీ విరమణపై లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, వ్యవసాయ ఆదాయం, అద్దె ఆదాయం, జీతంపై ప్రామాణిక తగ్గింపులతో సహా సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. అయితే కొత్త పన్ను విధానంలో లీవ్ ట్రావెల్ అలవెన్స్, ఇంటి అద్దె భత్యం, స్టాండర్డ్ డిడక్షన్, సెక్షన్ 80సీ, 80డీతో సహా పాత పన్ను విధానంలో లభించే అనేక తగ్గింపులు, మినహాయింపులు కొత్త పాలనలో కవర్ అవవు. సర్‌చార్జ్ రేటు రూ.5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న అధిక నికర విలువ కలిగిన వ్యక్తులకు సర్‌చార్జ్ రేటు 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గుతుంది. సర్‌చార్జ్ ఈ తగ్గింపు వారి ప్రభావవంతమైన పన్ను రేటును తగ్గిస్తుంది. ఈ ఆదాయ బ్రాకెట్లోని వ్యక్తులకు ఉపశమనం అందిస్తుంది. ఉత్తమమైన విధానం ఏంటి? పాత, కొత్త పన్ను విధానాల మధ్య ఎంపిక వ్యక్తిగత ప్రాధాన్యతలు, ఆర్థిక లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. కొత్త పాలనను ఎంచుకునే పన్ను చెల్లింపుదారులు పెట్టుబడులలో ఎక్కువ సౌలభ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా లాక్-ఇన్ పీరియడ్లతో కూడిన సాధనాలను నివారించేందుకు ఇష్టపడతారు. అయితే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకరి ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలతో ఏ పాలన మెరుగ్గా సరిపోతుందో తెలుసుకోవడానికి ఆదాయపు పన్ను కాలిక్యులేటర్‌ను ఉపయోగించడం ఉత్తమం.

## సిబిల్ స్కోర్ విషయంలో అవన్నీ అపోహలే..! సిబిల్ స్కోర్ పెంచే సూపర్ టిప్స్ ఇవే..!

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లోన్లు తీసుకోవడం అనేది సర్వసాధారణమైపోయింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు లోన్లు అందించడానికి సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటాయి. దీంతో ప్రతి వ్యక్తి మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచడం అనేది మొదటి బాధ్యతగా మారింది. రుణాలు తీసుకునే చరిత్రను నిర్మించడంతో మీ క్రెడిట్‌ను చక్కగా నిర్వహించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది సాధారణంగా 300 నుంచి 900 వరకు ఉండే మూడు అంకెల సంఖ్య, ఇది ఒక వ్యక్తికు సంబంధించిన క్రెడిట్ యోగ్యతను ప్రతిబింబిస్తుంది. ఇది మీకు రుణం ఇచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి రుణదాతలు ఉపయోగించే స్కోర్‌గా ఉంటుంది. అధిక స్కోర్ మెరుగైన క్రెడిట్ చరిత్రను సూచిస్తుంది. అలాగే మీ రుణ ఆమోదం, అనుకూలమైన వడ్డీ రేట్ల అవకాశాలను పెంచుతుంది. క్రెడిట్ స్కోర్‌పై అపోహలు మీ క్రెడిట్ స్కోర్‌ని నిర్ణయించడంలో చెల్లింపు చరిత్ర అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి. మీరు క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు మరియు యుటిలిటీ బిల్లులతో సహా మీ బిల్లులను సకాలంలో చెల్లించారని నిర్ధారించుకోవాలి. మీ క్రెడిట్ పరిమితులకు సంబంధించి అధిక క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లను నిర్వహించడం మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.మీ స్కోర్‌ను తగ్గించే ఎర్రర్‌లు లేదా తప్పుల కోసం మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. క్రెడిట్ బ్యూరోతో మీరు కనుగొన్న ఏవైనా వ్యత్యాసాలను గమనించాలి. క్రెడిట్ కార్డులు, రుణాలు, తనఖాలు వంటి వివిధ రకాల క్రెడిట్‌ల మిశ్రమాన్ని కలిగి ఉండటం మీ క్రెడిట్ స్కోర్‌ను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. అయితే మీ క్రెడిట్ మిశ్రమాన్ని వైవిధ్యపరచడానికి మీకు అవసరం లేని ఖాతాలను తెరవవద్దు. పాత క్రెడిట్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ చరిత్రను తగ్గించవచ్చు, ఇది మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు. సుదీర్ఘ క్రెడిట్ చరిత్రను నిర్వహించడానికి మీరు వాటిని తరచుగా ఉపయోగించకపోయినా పాత ఖాతాలను తెరిచి ఉంచండి. కొత్త క్రెడిట్ కోసం తరచుగా దరఖాస్తు చేయడం వల్ల మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లేదా అధిక మొత్తంలో ఉన్నారని రుణదాతలకు సూచించవచ్చు. మీకు అవసరమైనప్పుడు మాత్రమే క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకోండి. చెల్లించాల్సిన పూర్తి మొత్తం కంటే తక్కువ రుణాలను సెటిల్ చేయడం ఇప్పటికీ మీ క్రెడిట్ నివేదికలో చూపుతుంది. తద్వారా మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చు.




సాధ్యమైనప్పుడల్లా అప్పులు పూర్తిగా చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకోండి. క్రెడిట్ స్కోర్ మెరుగుదలకు చిట్కాలు క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు హాని కలిగించవచ్చు. మీ అందుబాటులో ఉన్న క్రెడిట్‌ని తగ్గించడంతో పాటు క్రెడిట్ చరిత్రను తగ్గిస్తుంది. ఈ రెండూ మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. మీరు మీ క్రెడిట్ నివేదిక లేదా స్కోర్‌ని తనిఖీ చేసినప్పుడు అది సెన్సిటివ్ విచారణగా పరిగణిస్తారు. అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపదు. అయితే రుణదాతల నుండి కఠినమైన విచారణలు మీ స్కోర్‌ను కొద్దిగా తగ్గించగలవు. మీ క్రెడిట్ కార్డ్‌పై బ్యాలెన్స్‌ని కలిగి ఉండటం వల్ల మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడదు. ఇది అధిక వడ్డీ ఛార్జీలకు దారి తీస్తుంది. మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మీ ఆదాయం నేరుగా మీ క్రెడిట్ స్కోర్ లెక్కింపులో చేర్చరు. అయితే కొన్ని రకాల రుణాల కోసం మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేసేటప్పుడు రుణదాతలు మీ ఆదాయాన్ని పరిగణించవచ్చు.

## ఇకపై అమెజాన్‌లో తక్కువ ధరకే వస్తువులు..

# అందుబాటులోకి కొత్త సేవలు..




ఈ-కామర్స్ రంగంలో తనదైన ముద్ర వేసింది ప్రముఖ సంస్థ అమెజాన్. ఎక్కడో అమెరికాలో మొదలైన ఈ సంస్థ నేడు ప్రపంచమంతా విస్తరించింది అంటేనే అమెజాన్ క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే వినియోగదారులకు ఎప్పటికప్పుడు మంచి మంచి ఆఫర్లను ప్రకటిస్తూ యూజర్లను ఆకట్టుకునే అమెజాన్ తాజాగా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టింది. తక్కువ ధరలో వస్తువుల కోసం కొత్త సేవలను ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకు వస్తువులు లభించే మీషో, షాప్సీ గుర్తొస్తాయి. అయితే ప్రస్తుతం అమెజాన్ కూడా ఇలాంటి సేవలనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బజార్ పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఇప్పటికే ఈ యాప్ సైతం అందుబాటులోకి వచ్చింది. రూ. 600లోపు విలువ కలిగిన దుస్తులు, వాచ్‌లు, ఫుట్‌వేర్‌ను అందించడమే లక్ష్యంగా కొత్త వ్యాపార విభాగాన్ని ప్రారంభించినట్లు అమెజాన్ తెలిపింది. ఇందులో తక్కువ ధరకే అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. చీరలు, కుర్తాలు, షర్టులు, టీషర్టులు, చిన్నపిల్లల దుస్తులు, బెడ్‌షీట్లు, డోర్ కర్టెన్స్, హ్యాండ్ బ్యాగులు వంటి అనేక రకాల వస్తువులను ఇందులో అందుబాటులో ఉంచుతారు. దేశం నలుమూలలా ఉన్న మానుఫాక్చరింగ్ హబ్స్ నుంచి సెల్లర్లు తమ ఉత్పత్తులను ఈ బజార్ వేదికగా విక్రయిస్తారు. అందుకే ఇందులో ధర తక్కువగా ఉండనుంది. అలాగే సెల్లర్ల నుంచి ఎలాంటి ఫీజూ వసూలు చేయడం లేదు. అయితే ఈ వస్తువుల డెలివరీకి మాత్రం 4 నుంచి 5 రజులు పడుతాయిని కంపెనీ తెలిపింది. సాధారణంగా అమెజాన్‌లో అయితే ఆర్డర్ చేసిన రెండు రోజుల్లోనే వస్తువులు డెలివరీ అవుతాయనే విషయం తెలిసిందే. షాప్సీ, మీషో వంటి ఈ కామర్స్ సంస్థలకు పోటీనిచ్చేందుకు అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. మరి అమెజాన్ బజార్ ఏ మేర సక్సెస్ అవుతుందో చూడాలి.

## పేటీఎం ద్వారా ఫాస్టాగ్ రీచార్జ్ సాధ్యమేనా..? ఈ టిప్స్ పాటిస్తే చాలంటున్న నిపుణులు

ఫాస్ట్‌ట్యాగ్ అంటే టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా టోల్ ట్యాక్స్ చెల్లించేందుకు వీలు కల్పిస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా టోల్ చెల్లింపును తీసుకుంటుంది. నాలుగు చక్రాల వాహనాలు టోల్ బూత్‌ను దాటినప్పుడు వాటి విండ్‌స్క్రీన్‌పై ఉంచిన ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్ ద్వారా ఆటోమేటిక్‌గా టోల్‌ను తగ్గించవచ్చు. ఫాస్ట్‌ట్యాగ్ లేని వ్యక్తులు ఫిబ్రవరి 16, 2021 నుంచి జాతీయ రహదారులపై ఉన్న ప్లాజాల ద్వారా డబుల్ ట్యాక్స్ చెల్లించడం ద్వారా జరిమానా విధిస్తారు. హైవేల్లోని అన్ని టోల్ ప్లాజాల వెలుపల ఉన్న కియోస్క్‌ల వద్ద ఎవరైనా తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఎక్కువ మంది వ్యక్తులు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా లేదా పేటీఎం వంటి సేవల్లో ఈ-వాలెట్ల ద్వారా రీఛార్జ్ చేస్తున్నారు. పేటీఎంలో రీచార్జ్ ఇలా మీ పేటీఎం ఖాతాకు లాగిన్ అవ్వాలి. 'రీఛార్జ్ బిల్ చెల్లింపులు' ఎంపికను ఎంచుకోవాలి. 'ట్రాన్సిట్' విభాగానికి క్రిందికి స్క్రోల్ చేయాలి. 'ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్' ఎంపికను ఎంచుకోవాలి. ఎంపికల జాబితా నుండి ఫాస్టాగ్ జారీచేసే బ్యాంకును ఎంచుకోవాలి. మీ వాహనం నంబర్‌ని అందించి, 'ప్రొసీడ్'పై క్లిక్ చేయాలి. రీఛార్జ్ మొత్తాన్ని నమోదు చేసి, 'ప్రొసీడ్' క్లిక్ చేయాలి. అనంతరం చెల్లింపు ఎంపికను ఎంచుకుంటే అది పేటీఎం వాలెట్ బ్యాలెన్స్, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్/క్రెడిట్ ద్వారా కావచ్చు. చెల్లింపు పూర్తయ్యాక మీరు చేసిన చెల్లింపు గురించి నోటిఫికేషన్ పొందుతారు. మార్చి 26న పేటీఎం తన యాప్ ద్వారా నేరుగా ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్‌ను పేటీఎం వాలెట్‌కి లింక్ చేసినప్పుడు వినియోగదారు ప్రత్యేకంగా ఫాస్టాగ్‌కను రీఛార్జ్ చేయడానికి కాకుండా వారి పేటీఎం వాలెట్‌లో బ్యాలెన్స్‌ను నిర్వహించాలి. ఇది అంతర్రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. అలగే వారి ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్‌ను ట్రాక్ చేయడంలో ఒక అవాంతరం నుండి తప్పించుకుంటుంది. పేటీఎంలో ఫాస్టాగ్ కొనుగోలు ఇలా ఫాస్టాగ్ ఖాతా తెరిచి బై హెచ్‌డీఎఫ్‌సీ ఫాస్టాగ్ అని సెర్చ్ చేసి ఎంచుకోవాలి కస్టమర్, వాహన వివరాలను పూరించాలి. చెల్లింపు చేసి, మీ ఇంటి చిరునామాకు హెచ్‌డీఎఫ్‌సీకు ఫాస్ట్‌ట్యాగ్‌ని డెలివరీ అవుతుంది. ఎన్‌హెచ్ఏఐ పేటీఎం ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు మార్చి 15లోపు కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌ని మరొక బ్యాంక్ నుంచి పొందాలని సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్‌హెచ్ఏఐ ఒక వాహనం, ఒక ఫాస్ట్‌ట్యాగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. బహుళ వాహనాలకు ఒకే ఫాస్ట్‌ట్యాగ్‌ని ఉపయోగించలేరు లేదా ఒక వాహనానికి బహుళ ఫాస్ట్‌ట్యాగ్‌లను లింక్ చేయలేరు. అందువల్ల కేవైసీ ద్వారా ఫాస్ట్‌ట్యాగ్‌ని ధ్రువీకరించాల్సి ఉంటుంది.






# చందన

# నీకు నువ్వే సాయం చేసుకో

'లెట్ ఈషా హెల్ప్ ఈషా' అనుకుందామె. 16 ఏళ్ల వయసులో తనకు 'బైపోలార్ డిజార్డర్' ఉందని డాక్టర్లు చెప్పాక ఈషా వినోద్ చోప్రా తనకు తనే సాయం చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆ డిజార్డర్‌తో పోరాటం చేస్తూనే స్త్రీల మానసిక సమస్యల పై చైతన్యం కలిగిస్తోంది. దర్శకుడు విధు వినోద్ చోప్రా కుమార్తె అయిన ఈషా మానసిక సమస్యతో తన పోరాటంపై తాజాగా 'ఫైండింగ్ ఆర్డర్ ఇన్ డిజార్డర్' పుస్తకాన్ని వెలువరించింది. అందరూ తెలుసుకోవాల్సిన సంగతులు ఇందులో ఉన్నాయి. భారతదేశంలో 2023 సంవత్సరంలో జరిగిన అంచనా ప్రకారం 7 కోట్ల మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. వీరిలో స్త్రీల శాతం తక్కువ కాదు. మానసిక సమస్యలు 14 ఏళ్ల వయసు నుంచి కనిపిస్తాయి. 25 ఏళ్ల వయసుకు పూర్తిగా వ్యక్తమవుతాయి. కాబట్టి 14 నుంచి 25 ఏళ్ల మధ్య వయసులో పిల్లల్ని పరిశీలిస్తూ వారి సమస్యను తల్లిదండ్రులు గుర్తించగలిగితే చాలా వరకూ ఆ పిల్లలకు తమ సమస్య అర్థమయ్యి దానిని ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుంది. కాని దురదృష్టవశాత్తు ఈ ఎరుక ఉన్న తల్లిదండ్రులు తక్కువ. స్కూల్ టీచర్లు తక్కువ. 'అందుకే నేను ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేటర్‌గా నా జీవితాన్ని గడపదలుచుకున్నాను. అందుకు అవసరమైన కోర్సును కెనడాలో పూర్తి చేసే దశలో ఉన్నాను. పిల్లల మానసిక సమస్యలనే కాదు... పిల్లలు నార్మల్‌గా ఉండి తల్లిదండ్రులు మానసిక సమస్యలతో బాధ పడుతున్నా పిల్లల జీవితం పెను ఒత్తిడికి లోనవుతుంది. స్కూల్ టీచర్లు ఇలాంటి సమయంలో పిల్లలకు అండగా ఉండాలి. అయితే స్కూల్ టీచర్లకు అలాంటి ట్రయినింగ్ ఉండటం లేదు' అంటుంది ఈషా వినోద్ చోప్రా.సుప్రసిద్ధ దర్శకుడు విధు వినోద్ చోప్రా, అతని రెండవ భార్య షబ్నమ్ సుఖదేవ్‌ల సంతానం ఈషా. వారు తర్వాతి కాలంలో విడాకులు తీసుకున్నారు. 'మా తాతగారు (అమ్మ తండ్రి) ఎస్.సుఖదేవ్ గొప్ప డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్. ఆయనకు మానసిక సమస్యలు ఉండేవని తర్వాత తెలిసింది. నా సమస్యకు మూలం అక్కడే ఉండొచ్చు' అంటుంది ఈషా.బైపోలార్ డిజార్డర్.. ఉన్నట్టుండి బోలెడంత ఉత్సాహం రావడం, భారీ పనులు సంకల్పించడం, అతిగా మాట్లాడటం, నిద్ర పోలేక పోవడం, అయినప్పటికీ ముఖం తాజాగా ఉండటం... ఇది బైపోలార్ డిజార్డర్‌లో 'మేనియా' దశ. మరి కొన్నాళ్లకు హటాత్తుగా దేనిమీదా ఆసక్తి లేకపోవడం, నిర్లిప్తత, నిద్ర లేమి, ఏ పనీ సరిగా చేయలేకపోవడం.. ఇది 'డిప్రెషన్' దశ. ఈ రెండు దశల మధ్య ఊగిసలాడుతూ మధ్యలో నార్మల్‌గా ఉంటూ మానసికంగా అవస్థ పడే స్థితే 'బైపోలార్ డిజార్డర్'. 'నా పదహారవ ఏట డాక్టర్లు దీనిని గుర్తించారు. దీనిని ఎదుర్కొనడానికి సిద్ధమవమన్నారు' అని తెలిపింది ఈషా.నీకు నువ్వే సాయం చేసుకో.. 'మానసిక సమస్యలు వచ్చినప్పుడు ఎవరైనా సరే మొదట తమ మీద తాము విశ్వాసం నిలుపుకోవాలి. పెద్ద కొంపలేం మునగలేదు.. నేనూ అందరిలాంటి వ్యక్తినే... ఇది ఉన్నట్టుగానే గుర్తించక నీ పనిలో పడు అని ధైర్యం చెప్పుకోవాలి. ఆ తర్వాత వైద్య చికిత్సను పూర్తిగా విశ్వసించి డాక్టర్లు చెప్పినట్టు వినాలి. ఇవేవి సరిగా చేయకపోయినా ఇబ్బందిలో పడతాం' అంటుంది ఈషా. 'నాకు డిజార్డర్ ఉందని తెలిశాక దాన్ని ఆర్డర్‌లో పెట్టడానికి నాలోని సృజనాత్మక శక్తులన్నీ వెలికి తీశాను. కథక్ నేర్చుకున్నాను. పెయింటింగ్ నేర్చుకున్నాను. మానసిక సమస్యలకు సంబంధించిన రీసెర్చ్ చేశాను. మానసిక సమస్యల చైతన్యానికై ప్రచార కర్తగా మారాను. ఈ పనులన్నీ నా సమస్యను అదుపు చేయగలిగాయి. ఒక రకంగా చెప్పాలంటే బైపోలార్ డిజార్డర్ నా జీవితాన్ని ఆర్డర్‌లో పెట్టుకునే శక్తి నాకు ఇచ్చింది. అందుకే నా అనుభవాల గురించి రాసిన పుస్తకానికి 'ఫైండింగ్ ఆర్డర్ ఇన్ డిజార్డర్' అనే పేరు పెట్టాను' అంటోంది ఈషా.గట్టి బంధాలు.. 'హార్వర్డ్ యూనివర్సిటీలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం గట్టి మానవ సంబంధాలు ఉన్నవారు ఎక్కువ ఆయుష్షుతో ఉంటున్నారట. మానసిక సమస్యలు ఉన్న పేషెంట్లను చూసుకునే తల్లిదండ్రులు, కేర్‌గివర్లు ఎంత ప్రేమగా ఉంటే పేషంట్లకు అంత ధైర్యం దక్కుతుంది. సాధారణ జీవితంలో కూడా ఆరోగ్యకరమైన మానవ సంబంధాలే మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. దురదృష్టవశాత్తు ఇవాళ గట్టి బంధాలు ఉండటం లేదు. ఒక మనిషి ఉన్నాడనే ధైర్యమే నేడు కావలసింది. నేను నా మానసిక సమస్యను దాదాపుగా జయించడంలో నా భర్త, నా తోబుట్టువుల మద్దతు చాలా ఉంది' అని ముగించింది ఈషా.




# రైతు కూతురు డిప్యూటీ కలెక్టర్‌గా..!



ఓ సాధారణ రైతు కూతురు డిప్యూటీ కలెక్టర్ అయ్యి తన సొంత రాష్ట్రంలోనే విధులు నిర్వర్తిస్తుంటే ఆ ఆనందం మాటలకందనిది. చిన్నప్పుడూ అందరిలా సాధారణంగా చదివే అమ్మాయి అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందింది. ఇంటర్ ఫెయిల్ అవ్వడంతోనే ఆమె లైఫ్ టర్న్ తిరిగింది. ఆ ఓటమి ఆమెలో కసిని పెంచి ఈ స్థాయికి చేరుకునేలా చేసింది. ఆమె విజయగాథ ఏంటంటే.. ఆమె పేరు ప్రియాల్ యాదవ్. ఇండోర్‌కి చెందిన వ్యవసాయం కుటుంబ నేపథ్యం. తండ్రి రైతు, తల్లి గృహిణి. ఆమె చిన్నప్పుడూ అందిదిలా సాధారణ విద్యార్థే. బాగా చదివే విద్యార్థి మాత్రం కాదు. ఏదో పరీక్షల ముందు చదివి పాసైపోయామా.. అన్నట్లుగానే చదివేది. అయితే ఇంటర్మీడియెట్‌లో దారుణంగా ఫెయిల్ అయిపోవడం ఆమెను బాగా డిప్రెషన్‌కు గురి చేసింది. అదే ఆమెను బాగా కష్టపడి చదివేలా చేసింది. ఆ వైఫల్యం ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ పునరావృతం కాకూడదని గట్టిగా నియించుకుంది. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినా.. ప్రియాల్ తన తోటి వాళ్లందరూ డిగ్రీ వరకు చదవుకుని పెళ్లిళ్లు చేసేసుకుని వెళ్లిపోయినా..తాను మాత్రం బాగా చదివి ఆఫీసర్ స్థాయిలో ఉండే ఉద్యోగ్నాన్ని పొందాలని ప్రగాఢంగా కోరుకుంది.అందుకే మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ (ఎంపీపీఎస్‌సీ) పరీక్షలో ఒకటి, రెండుసార్లు కాదు ఏకంగా మూడుసార్లు పాసయ్యింది. 2019లో తొలిసారిగా మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్(ఎంపీపీఎస్‌సీ) రాసినప్పుడూ..జిల్లా రిజిస్ట్రార్‌గా ఉద్యోగం సంపాదించింది. ఆ తర్వాత 2020లో రెండో ప్రయత్నంలో 34వ ర్యాంక్‌ను సాధించి సహకార శాఖలో అసిస్టెంట్ కమిషనర్ ఉద్యోగానికి ఎంపికైంది. ఇక చివరి ప్రయత్నంలో తన ర్యాంకు మరింత మెరుగుపడింది. ఏకంగా ఆరో ర్యాంకు సాధించి.. తన సొంత రాష్ట్రానికే డిప్యూటి కలెక్టర్ నియమితురాలయ్యింది. తనను ఆ ఓటమి నీడలా వెంటాడి భయపెట్టిందని, అది మళ్లీ జీవితంలో అస్సలు రాకూడదన్న కసి ఈ స్థాయికి వచ్చేలా చేసిందని చెప్పుకొచ్చింది ప్రియాల్. అక్కడితో ఆమె విజయం ఆగిపోలేదు..ఐఏఎస్ కావలన్నది ఆమె తదుపరి లక్ష్యం. ప్రియాల్ యాదవ్ ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలలో విజయం సాధించి ఐఏఎస్ అధికారి కావాలనే లక్ష్యంపై దృష్టిసారించింది. తాను డిప్యూటీ కలెక్టర్ పనిచేస్తూనే ఐఏఎస్ పరీక్షలకు సిద్ధమవుతానని అంటోంది ప్రియాల్. ప్రస్తుతం ఆమె ఇండోర్ జిల్లా రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తిస్తుంది. విజయానికి ముగింపు లేదు అనడానికి ప్రియాల్ ఒక ఉదాహరణ కదూ. ఓటమితో కుంగిపోకుండా..దాన్నే తన కెరీర్‌ని మంచిగా నిర్మించుకోవడానికి పునిదిగా చేసుకుని సక్సెస్‌కి మారుపేరుగా నిలిచింది. అందరి చేత శెభాష్ ప్రియాల్ అని అనిపించుకుంది.

# వెదురు సారంతో కొరియన్ గ్లాస్ చర్మం..!

కొరియన్ చర్మానికి ఉన్న క్రేజ్ అంత ఇంత కాదు. పైగా అందుకు సంబంధించిన? బ్యూటీ ప్రొడక్ట్స్ మార్కెట్లోకి ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తున్నాయి కూడా. అయితే అవన్నీ ఆ బ్రాండ్‌లకు తగ్గ రేంజ్ ధరల్లోనే ఉంటాయనేది తెలిసిందే. అలా కాకుండా మనకున్న అందుబాటులోని వనరులతో కూడా కొరియన్ గ్లాస్ చర్మాన్ని పొందొచ్చు. అదెలాగో చూద్దామా..!వెదుర రసంతో కొరియన్ల లాంటి గ్లాస్ సౌందర్యాన్ని సొంతం చేసుకోవచ్చు. చక్కగా వారిలా ప్రకాశవంతమైన మచ్చలేని చర్మాన్ని సొంతం చేసుకోవచ్చట. వెదురు సారం ముఖాన్ని కాంతివంతంగా ఉండేలా చేస్తుందట. ఇందులో ఉండే సిలికాన్ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించే ఖనిజంలా పనిచేస్తుంది. చర్మాన్ని దృఢంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్ది వచ్చే సిలికా స్థాయిలు తగ్గుతాయి. ముడతలు వచ్చి చర్మం ఆకృతి మారిపోయి, వృధాప్య సంకేచ్చేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. అలాంటివి రాకూడదంటే చర్మ సంరక్షణలో భాగంగా వెదురు సారాన్ని ముఖానికి అప్లై చేస్తే సిలికా స్థాయిలు పెరగడమే గాక యవ్వనవంతమైన మెరిసే చర్మ మీ సొంతం అవుతుంది. దీనిలో ఉండే హైడ్రేటింగ్, మాయిశ్చరైజింగ్ కారకాలు చర్మాన్ని బొద్దుగా , మృదువుగా చేస్తాయి. ఇందులో అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది చర్మంలోని తేమను నిలుపు కోవడంలో సహాయపడుతుంది. చర్మాన్ని ముడతలు, గీతలు వంటివి పడకుండా ఉండేలా రిపేర్ చేస్తుంది. పొడి చర్మం వారికి ఈ వెదురుసారం అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే చర్మంపై ఉండే మంట, చికాకులను దూరం చేస్తుంది. ఎర్రటి మెటి మలు, చికాకు వంటి సమస్యలను దూరం చేస్తుంది. అంతేగాదు వెదురుసారంలో ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్లు ఉన్నాయి.



# ఏది కల్తీ.. ఏది హెల్దీ..?.. కల్తీ నూనెను కనిపెట్టడం ఎలా..?

పండుగొచ్చిందంటే నూనెలు తెగ కాగాల్సిందే! శుద్ధమైన పల్లీనూనె సలసల మసులుతుంటే%ౌ% ఆ పరిమళం వాడకట్టునంతా కట్టిపడేస్తుంది. కానీ కల్తీ నూనెలు రాజ్యమేలడం మొదలయ్యాక ఆ సువాసనలు మాయమైపోయాయి. తిరగమోతలో రుద్రాక్ష పరిమాణంలో ఇంగువ వేసినా.. వాసన వంటింటి గుమ్మం దాటకుండా తయారైంది. దీనికంతటికీ కల్తీ నూనే కారణం. అయితే ఏది మంచి నూనో, ఏది కల్తీ నూనో కనిపెట్టడం బ్రహ్మవిద్యేం కాదు. చిన్నచిన్న చిట్కాలతో ఇట్టే తెలుసుకోవచ్చు. ఒక తెల్ల కాగితం తీసుకొని.. కొద్దిగా నూనె వేసి ఆరబెట్టాలి. నూనె స్వచ్ఛమైనది అయితే.. అది వృత్తంలాగా వ్యాపిస్తుంది. అదే నకిలీదైతే పేపర్‌పై పూర్తిగా ఇంకిపోకుండా పక్క దారులకు పాకుతుంది. ఒక గిన్నెలో కొంచెం నూనె పోసి ఫ్రీజర్‌లో ఉంచాలి. స్వచ్ఛమైన నూనైతే ఘనీభవిస్తుంది. కల్తీదైతే అలాగే ద్రవరూపంలో ఉంటుంది. స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఫ్రీజర్‌లో ఉంచితే 30 నిమిషాల్లో గడ్డ కడుతుంది. అలా కాలేదంటే%ౌ% దాల్ మే కుచ్ కాలాహై అనుకోవచ్చు! స్వచ్ఛమైన పల్లీనూనె సువాసన కలిగి ఉంటుంది. కల్తీదైతే.. కాస్త చేదు వాసన వస్తుంటుంది. అంతేకాదు కల్తీనూనె కాస్త చిక్కగా ఉంటుంది. ఈ విషయాలు పరిశీలించి కల్తీనూనె బారినపడకుండా జాగ్రత్తపడండి.

# ట్రెడ్‌మిల్ వర్సెస్ వాకింగ్: ఏది బెటర్? నిపుణులు ఏమంటున్నారంటే..

వాకింగ్ ఆరోగ్యానికి చాలా మంచిది. అలాగే ట్రెడ్‌మిల్ కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సమతుల్య వ్యాయామ నియమావళిలో భాగంలో ఏ వ్యాయామం బెటర్‌గా ఉంటుందనే ప్రశ్న అందరికి వచ్చే కామన్ సందేహం. ఈ విషయంలో ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే.నడక అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వ్యాయామానికి సంబంధించిన అత్యంత సులభమైన వర్కౌట్. ఇది అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా గుండెజబ్బులు, స్ట్రోక్, అధిక రక్తపోటు, టైప్2 డయాబెటిస్ వంటి వివిధ సమస్యలను ఎదుర్కొనడంలో సహాయపడుతుంది. శారీరక ప్రయోజనాలే కాకుండా మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. అంతేగాదు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. మరి ఇలాంటి ప్రయోజనాలు ట్రెడ్‌మిల్‌పై నడిచినా లభిస్తున్నాయి కదా మరీ రెండింటిలో ఏది బెటర్ అనే సందేహం అందిరిలో మెదిలే ?ప్రశ్న. రెండు కూడా శరీరానికి మంచి ప్రయోజనాలే అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది ఎంచుకుంటే బెస్ట్ అంటే..ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు.. ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల కలిగే ?ప్రయోజనాల గురించి వైద్యులు ఏమంటున్నారంటే..నియంత్రిత వాతావరణంలో ట్రెడ్‌మిల్‌పై నడవడం జరుగుతుంది. వర్షం, మంచు లేదా వేడి వాతావరణాల్లో బయటకు రానివాళ్లకు, లేదా పడనివాళ్లకు ఇది బెస్ట్ ఆప్షన్. అదీగాక ఆధునిక ?ట్రెడ్‌మిల్‌లు వివిధ సెట్టింగులతో వస్తున్నాయి. ఇవన్నీ మంచి వర్కౌట్‌లకు అనుగుణంగా ఉన్నాయి. శరీరానికి తగిన వ్యాయామం లభించినట్లు అవుతోంది కూడా. ట్రెడ్‌మిల్‌లు కుషన్డ్ ఉపరితలాలు కలిగి ఉంటాయి. అందువల్ల బహిరంగ ఉపరితలాలపై నడవడం కంటే దీనిపై నడవడం వల్ల కీళ్లకు మేలు చేస్తాయి. కీళ్ల నొప్పులతో బాధపడే వాళ్లకు లేదా ఆర్థోపెడిక్ సర్జరీల నుంచి కోలుకుంటున్న వారికి ఈ ఫీచర్ కీలకం. ముఖ్యంగా భద్రత ఉంటుంది. ఇంటిలోపలే ట్రెడ్‌మిల్‌పై నడవడం వల్ల ట్రాఫిక్ వంటి సమస్యలు ఎదురవ్వవు. ఎలాంటి ప్రమాదాలు ఎదురుకావు.




# చైతన్య పథం




ఐక్యరాజ్య సమితి 'గర్ల్ అప్' మూవ్‌మెంట్‌కు ఇండియా కంట్రీ మేనేజర్ అయిన అదితి అరోరా ఆ సంస్థ ద్వారా మహిళల మానసిక ఆరోగ్యం నుంచి ఉపాధి అవకాశాల వరకు ఎన్నో అంశాలపై పని చేస్తోంది. 'స్టోరీ టెల్లింగ్'లో శిక్షణ ఇస్తోంది. మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా ?పోరాడుతోంది. 'పీరియడ్ ?పావర్టీ'ని దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మహిళా సాధికారత, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న అమెరికాకు చెందిన 'జస్ట్ ఏ గర్ల్ ఇంక్' స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తోంది....ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో ఎంతోమంది మహిళలను నాయకులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించింది 'గర్ల్ అప్'.'ప్రపంచాన్ని మార్చే అద్భుత శక్తి అమ్మాయిలకు ఉంది' అంటున్న అదితి అరోరా వారి హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కొత్త అవకాశాల ప్రపంచంలోకి తీసుకు వెళుతోంది. 'గర్ల్ అప్ ఇండియా' ద్వారా దేశవ్యాప్తంగా లింగ సమానత్వం, సామాజిక మార్పుపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది అదితి.యువతలో ఎంతోమందిని చేంజ్‌మేకర్స్‌గా తీర్చిదిద్దింది.పొలిటికల్ సైన్స్ చదువుకున్న అదితి కాలేజీ రోజుల నుంచి మహిళా హక్కులు, స్త్రీ సాధికారతకు సంబంధించిన అంశాలపై పని చేస్తోంది. జెనీవాలో చదువుతున్నప్పుడు 'జెండర్ అండ్ మైన్ యాక్షన్' పోగ్రాంలో భాగంగా మందు పాతర బాధిత దేశాలలో మహిళల భద్రత కోసం పనిచేసింది. 'గర్ల్ అప్' పనితీరు విషయానికి వస్తే సంస్థలో సిబ్బంది, కన్సల్టెంట్‌ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించడానికి అదేమీ అడ్డంకి కాలేదు. 'ఓపెన్ టు ఎవ్రీ వన్' అంటున్న 'గర్ల్ అప్' దేశంలోని వివిధ పా?ంతాలలోని వాలంటీర్‌లతో కలిసి పనిచేస్తోంది.తమలోని శక్తిని అమ్మాయిలు గుర్తించేలా కార్యక్రమాలు రూపో?ందిస్తోంది.విధాన నిర్ణయాలలో వారి అభిప్రాయాలకు అధికరపాధాన్యత ఇస్తోంది.'లింగ సమానత్వం' విషయంలో క్రియాశీలంగా పనిచేస్తోంది గర్ల్ అప్.'అబ్బాయిలను ఒకరకంగా, అమ్మాయిలను ఒకరకంగా చూసే విధానంలో మార్పు రావాలి. లింగ సమానత్వానికి ఇదే తొలిమెట్టు. అమ్మాయిలు చదువులో తమ ప్రతిభను నిరూపించుకొని శక్తిమంతులు కావాలి. ఎవరికీ తీసిపోము అని నిరూపించాలి. లింగ సమానత్వం విషయంలో ?పౌర సమాజం, విధాన నిర్ణేతలు, విద్యావేత్తల పాత్ర కీలకం' అంటుంది అదితి.మనకు తెలియకుండానే పురుషాధిపత్య భావజాలం మనలో లీనమై ఉంటుంది. రకరకాల సందర్భాలలో అది వ్యక్తం అవుతుంటుంది. 'ఇలాంటివి నివారించాలంటే ఏం చేయాలి?' అనేదానిపై కూడా తన అభిప్రాయాలను ప్రకటించింది అదితి.'శరీరం నుంచి దుస్తుల ఎంపిక వరకు మహిళలు ఏదో ఒక సందర్భంలో కామెంట్స్ రూపంలో హింసను ఎదుర్కొంటున్నారు' అంటున్న అదితి తాను కూడా అలాంటి హింస బాధితురాలే. 'కామెంట్స్ విని బాధపడటం కాకుండా అలాంటి కామెంట్స్ మళ్లీ వినిపించకుండా చేయాలి' అంటుంది అదితి.'మార్పు సాధ్యపడదు' అనేది నిరాశావాదం.'తప్పకుండా సాధ్యపడుతుంది' అనేది శాస్త్రీయ ప్రాతిపదికపై ఏర్పడిన ఆశావాదం. మార్పు రావడానికి కొంత సమయం పడుతుంది. ఆ సమయం త్వరగా రావడానికి 'గర్ల్ అప్'లాంటి సంస్థలు, అదితిలాంటి వ్యక్తులు క్షేత్రస్థాయిలో చేస్తున్న కార్యక్రమాలు కీలకం అవుతాయి.'నిన్న నువ్వు ఏమిటో తెలుసుకొనే జ్ఞాపకం నీలో ఉన్నట్లే రేపు నువ్వు ఏమిటో నిరూపించుకునే జ్ఞానం, శక్తి నీలో ఉన్నాయి' అంటుంది అదితి అరోరా. దిశానిర్దేశం.. లింగ సమానత్వం, స్త్రీవాదం గురించి మాట్లాడడానికి స్కూల్స్, కాలేజీలకు వెళుతుంటుంది అదితి అరోరా. విద్యార్థుల మనసుల్లో దాగున్న ఎన్నో సందేహాలు ఆ సమయంలో బయటికి వస్తాయి. వాటికి సమాధానం ఇవ్వడమే కాదు దిశానిర్దేశం కూడా చేస్తుంది అదితి అరోరా. ఎన్నో బడులు, కాలేజీలలో గర్ల్ అప్ క్లబ్‌లను ఏర్పాటు చేసింది. ప్రతి క్లబ్‌లో అయిదుగురు సభ్యులతో పాటు ప్రెసిడెంట్, వైస్%-%ప్రెసిడెంట్, సెక్రెటరీలు ఉంటారు. నిర్దిష్టమైన అంశాలపై ఈ క్లబ్‌ల కోసం వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించింది. అయితే కొన్ని విద్యాసంస్థలు మాత్రం 'ఇలాంటి విషయాలు అమ్మాయిలకు ఎందుకు' అన్నట్లుగానే వ్యవహరించాయి. వారి ధోరణితో ఎప్పుడూ నిరాశపడలేదు అదితి.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.


## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్ఫరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.



## గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య

దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మీ' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టట్టై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.



## అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు

తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శు భాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.

## నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల



మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెళిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.



## బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి

బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



## ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

### స్వల్పంగా గాయపడ్డ హీరో

దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాంరగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com